3rd ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు




సముద్రంలో ఎదురీత..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 29 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 271 / పేజీలు : 8 / వెల : రూ.5/-




## జర్మనీ నుంచి ఇక ఏటా 90వేల వీసాలు

- యావత్ ప్రపంచం భారత్ వైపు ఆసక్తిగా చూస్తోంది
- భారత్ మాటలను ప్రపంచ దేశాలు అత్యంత శ్రద్ధతో వింటున్నాయి
- మన దేశం వివిధ రంగాల్లో కల్పిస్తున్న అవకాశాల గురించి విస్తృతంగా చర్చించుకుంటున్నాయి
- భారత్‌తో కలిసి అభివృద్ధిపథంలో నడిచేందుకు బ్రిక్స్ దేశాలు చొరవ చూపుతున్నాయి
- గుజరాత్‌లోని అమ్రేలి జిల్లాలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ప్రధాని మోదీ..
- భారతీయులకు ఏటా 90వేల వీసాలు ఇస్తామని జర్మనీ చెప్పింది..
- అందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం మనచేతుల్లో ఉంది
- అభివృద్ధి సాగిస్తున్న కొద్దీ ప్రపంచ వేదికపై మన గౌరవం, ప్రభావం పెరుగుతుంది
- ప్రస్తుతం ప్రపంచం మొత్తం భారత్‌వైపు కొత్త దృష్టితో ఆసక్తిగా చూస్తోంది
- మన దేశ శక్తిసామర్థ్యాలను గుర్తిస్తోంది... మన మాటలను శ్రద్ధగా వింటోంది- ప్రధాని మోదీ

2లో

మన దేశం వివిధ రంగాల్లో కల్పిస్తున్న అవకాశాల గురించి ప్రపంచ దేశాలు విస్తృతంగా చర్చించుకుంటున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

యావత్ ప్రపంచం భారత్ వైపు ఆసక్తిగా చూస్తోందని, భారత్ మాటలను ప్రపంచ దేశాలు అత్యంత శ్రద్ధతో వింటున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన దేశం వివిధ రంగాల్లో కల్పిస్తున్న అవకాశాల గురించి విస్తృతంగా చర్చించుకుంటున్నాయన్నారు. భారత్‌తో కలిసి అభివృద్ధిపథంలో నడిచేందుకు బ్రిక్స్ దేశాలు చొరవ చూపుతున్నాయన్నారు. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లాలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ప్రధాని మోదీ.. భారతీయులకు ఏటా 90వేల వీసాలు ఇస్తామని జర్మనీ చెప్పిందని, అందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం మనచేతుల్లో ఉందన్నారు. "అభివృద్ధి సాగిస్తున్న కొద్దీ ప్రపంచ వేదికపై మన గౌరవం, ప్రభావం పెరుగుతుంది. ప్రస్తుతం ప్రపంచం మొత్తం భారత్‌వైపు కొత్త దృష్టితో ఆసక్తిగా చూస్తోంది. మన దేశ శక్తిసామర్థ్యాలను గుర్తిస్తోంది. మన మాటలను శ్రద్ధగా వింటోంది. ఇక్కడి అవకాశాల గురించి ప్రతి ఒక్కరూ

## ఈ పరిశ్రమ భారత్-స్పెయిన్ సంబంధాలను...


# బలోపేతం చేస్తుంది


### దేశ రక్షణ రంగ తయారీలో కీలక ఘట్టం చోటుచేసుకుంది

- ఈ పరిశ్రమ భారత్-స్పెయిన్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం
- సహా మేకిన్ ఇండియా, మేక్‌ఫర్ ది వరల్డ్ మిషన్‌ను బలోపేతం చేస్తుంది
- రెండేళ్లలో తొలి విమానాన్ని సైన్యానికి అందిస్తామని టాటా సన్స్ ఛైర్మన్
- ఎన్.చంద్రశేఖరన్ ప్రధాని మోదీకి హామీ ఇచ్చారు




దేశ రక్షణ రంగ తయారీలో కీలక ఘట్టం చోటుచేసుకుంది. గుజరాత్‌లోని వడోదరలో సైనిక రవాణా విమానాల ఉత్పత్తి కోసం నిర్మించిన దేశంలోనే తొలి ప్రైవేటు కర్మాగారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో కలిసి ప్రారంభించారు. దేశ రక్షణ రంగ తయారీలో కీలక ఘట్టం చోటుచేసు కుంది. గుజరాత్‌లోని వడోదరలో సైనిక రవాణా విమానాల ఉత్పత్తి కోసం నిర్మించిన దేశంలోనే తొలి ప్రైవేటు కర్మాగారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ పరిశ్రమ భారత్-స్పెయిన్ మధ్య సంబంధాలను బలోపేతం చేయడం సహా మేకిన్ ఇండియా, మేక్‌ఫర్ ది వరల్డ్ మిషన్‌ను బలోపేతం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రెండేళ్లలో తొలి విమానాన్ని సైన్యానికి అందిస్తామని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ ప్రధాని మోదీకి హామీ ఇచ్చారు.





## ఏపీలో ఆమ్రపాలికి...

# కీలక బాధ్యతలు..!!

### ఆ శాఖకు ఎండీగా నియమించిన చంద్రబాబు సర్కార్..

- అలాగే ఏపీ టూరిజం అథారిటీ CEOగాను పూర్తి అదనపు బాధ్యతలు
- కార్మికశాఖ ముఖ్యకార్యదర్శిగా వాణీ ప్రసాద్‌ను నియమించారు
- కార్మికశాఖ అదనపు బాధ్యతల నుంచి ఎం.ఎం.నాయక్‌ను రిలీవ్
- ఆరోగ్యం కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్‌గా వాకాటి కరుణను నియామకం
- జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా వాకాటి కరుణకు అదనపు బాధ్యతలు
- పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ జి.వాణిమోహన్‌ను బదిలీ
- సాధారణ పరిపాలన శాఖలో సర్వీసుల వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శిగా నియామకం
- ప్రస్తుతం ఆ బాధ్యతలు చూస్తున్న పోల భాస్కర్‌ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ
- తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ ఐఏఎస్, ఐపీఎస్‌లకు
- ఏపీకి వెళ్లాలని.. ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది డీవోపీటీ
- ఐఏఎస్‌ల పరిపాలనా వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకుంటే..
- ముగింపు ఉండదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది
- పలువురు అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు

2లో

తెలంగాణ నుంచి ఇటీవల ఏపీ క్యాడర్‌కు వెళ్లిన ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ సీఎస్ నీరభ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమ్రపాలిని ఏపీ టూరిజం ఎండీగా ప్రభుత్వం నియమించింది. అలాగే ఏపీ టూరిజం అథారిటీ CEOగాను పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. కార్మికశాఖ ముఖ్యకార్యదర్శిగా వాణీ ప్రసాద్‌ను నియమించారు. కార్మికశాఖ అదనపు



## అధికారులపై స్వామీజీ ఆరోపణలు

# సరికాదు: తితిదే

- తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి.. తమకు స్వామివారి దర్శన టిక్కెట్లను ఇవ్వకుండా అవమానించారు
- వాస్తవంగా స్వామీజీ 50 మందికి బ్రేక్ దర్శనం, 550 మందికి ప్రత్యేక ప్రవేశ దర్శనం
- తిరుమలలో వసతి కల్పించాలని తితిదే అధికారులను కోరారు..తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది
- కాబట్టి ఆ రోజు ఇంతమందికి దర్శనం కల్పించడం సాధ్యం కాదని ఆ సంఖ్యను తగ్గించాలని అధికారులు కోరారు
- స్వామీజీ అడిగిన వారందరికీ శ్రీవారి దర్శనం టిక్కెట్లు ఇవ్వలేదనే కోపంతో మీడియా ఎదుట అధికారులపై ఆయన ఆరోపణలు

**తిరుమల :** తితిదే అధికారులపై శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ చేసిన ఆరోపణలు సరికాదని తితిదే ఓ ప్రకటన విడుదల చేసింది. 'తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి.. తమకు స్వామివారి దర్శన టిక్కెట్లను ఇవ్వకుండా అవమానించారని' శ్రీకాకుళం జిల్లా కృష్ణాపురం గ్రామంలోని ఆనందాశ్రమ పీఠాధిపతులు శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ ఈ రోజు తిరుపతిలో మీడియా ఎదుట ఆరోపణలు చేశారు. దీనిపై తితిదే వివరణ ఇచ్చింది. 'వాస్తవంగా స్వామీజీ 50 మందికి బ్రేక్ దర్శనం, 550 మందికి ప్రత్యేక ప్రవేశ దర్శనంతోపాటు తిరుమలలో వసతి కల్పించాలని తితిదే అధికారులను కోరారు. సాధారణంగా తిరుమలలో

..2వ పేజీలో

## తప్పులన్నీ మీరు చేసి.. కూటమి ప్రభుత్వంపై..

# విమర్శలా?

విద్యుత్ ఛార్జీల పెంపుపై మాట్లాడే కనీస అర్హత మీకు ఉందా?

వైకాపా అసమర్థ పాలన, అస్మదీయులకు దోచిపెట్టింది వాస్తవం కాదా..

వైకాపా అధినేత జగన్‌కి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కౌంటర్ ఇచ్చారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై మాట్లాడే కనీస అర్హత మీకు ఉందా? అని ప్రశ్నించారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని అప్పగిస్తే వ్యక్తిగత స్వార్థంతో నాశనం చేసింది మీరు కాదా అని ధ్వజమెత్తారు. వైకాపా అసమర్థ పాలన, అస్మదీయులకు దోచిపెట్టింది వాస్తవం కాదా అని నిలదీశారు.

- ఉత్పత్తిదారులను భయపెట్టడంతో కేంద్ర ప్రభుత్వం, విదేశీ బ్యాంకుల వద్ద
- రాష్ట్రం పరువు పోవడానికి మీరు కారణం కాదా జగన్..అని ఆగ్రహం వ్యక్తం
- 2022-23, 2023-24 సంవత్సరాలకు గాను ఇంధన సర్దుబాటు ఛార్జీలను
- ప్రజలపై మోపాలని డిస్కంలకు అనుమతి ఇచ్చింది మీరే కదా...
- తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల రక్తం తాగారు
- అలాంటి మీరు చంద్రబాబు పాలనను విమర్శించడమేంటి?
- మీరు చేసిన తప్పిదాలతోనే కదా అనవసరంగా
- హిందూజా పవర్‌కు రూ.1200 కోట్లు కట్టాల్సి వచ్చింది
- వైకాపా హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి
- పోలవరం పూర్తి చేస్తానన్నారు.. చేయలేదు
- మూడు రాజధానులు నిర్మిస్తానని చెప్పి రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించారు
- తప్పులన్నీ మీరు చేసి.. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడమేంటి?
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కౌంటర్

2లో



**అమరావతి :** వైకాపా అధినేత జగన్‌కి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కౌంటర్ ఇచ్చారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై మాట్లాడే కనీస అర్హత మీకు ఉందా? అని ప్రశ్నించారు. మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని అప్పగిస్తే వ్యక్తిగత స్వార్థంతో నాశనం చేసింది మీరు కాదా అని ధ్వజమెత్తారు. వైకాపా అసమర్థ పాలన, అస్మదీయులకు దోచిపెట్టింది వాస్తవం కాదా అని నిలదీశారు. పీపీఏలను రద్దు చేయడం, ఉత్పత్తిదారులను భయపెట్టడంతో కేంద్ర ప్రభుత్వం, విదేశీ బ్యాంకుల వద్ద రాష్ట్రం పరువు

సూర్య



# అరుదైన చిరు జ్ఞాపిక..

### ఆనందంతో పొంగిపోయిన సీఎం చంద్రబాబు

తన అభిమాన నాయకుడు చంద్రబాబు నాయుడును నేరుగా కలిసి తీపి చిరు జ్ఞాపికను అందించింది ఓ విద్యార్థిని. విజయవాడ పడమట విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని లాస్యకు చంద్రబాబు అంటే అంతులేని అభిమానం. తన అభిమాన నాయకుడు చంద్రబాబు నాయుడును నేరుగా కలిసి తీపి చిరు జ్ఞాపికను అందించింది ఓ విద్యార్థిని. విజయవాడ పడమట విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని లాస్యకు చంద్రబాబు అంటే అంతులేని అభిమానం. గుర్తుగా ఏదైనా మంచి బహుమతి ఇవ్వాలని నిర్ణయించుకుంది. తన ఆర్థిక పరిస్థితి ఎందుకూ సహకరించకపోవడంతో తల్లడిల్లిపోయింది. తన అభిమాన నాయకుడు చంద్రబాబు నాయుడును నేరుగా కలిసి తీపి చిరు జ్ఞాపికను అందించింది ఓ విద్యార్థిని. విజయవాడ పడమట విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని లాస్యకు చంద్రబాబు అంటే అంతులేని అభిమానం. గుర్తుగా ఏదైనా మంచి బహుమతి ఇవ్వాలని నిర్ణయించుకుంది. తన ఆర్థిక పరిస్థితి ఎందుకూ సహకరించకపోవడంతో తల్లడిల్లి పోయింది. తన స్వహస్తాలతో గీసిన సీఎం చంద్రబాబు



రేఖాచిత్రాన్ని తీసుకొని సోమవారం సచివాలయానికి వచ్చింది. తాను గీసిన చిత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేయ డంతో చంద్రబాబు నాయుడు ఆనందంతో మురిసిపోయారు. తన స్వహస్తాలతో గీసిన సీఎం చంద్రబాబు రేఖాచిత్రాన్ని తీసుకొని సోమవారం సచివాలయానికి వచ్చింది. తాను గీసిన చిత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేయడంతో చంద్రబాబు నాయుడు ఆనందంతో మురిసిపోయారు. "సంపద సృష్టించి పేదవారికి పంచి ఇచ్చే పెన్నిధికి ఒక పేద విద్యార్థి ఇచ్చే చిరుజ్ఞాపిక' అంటూ చిత్రంపై ఆ విద్యార్థిని రాసింది. ఇది చూసి ముగ్ధుడైన చంద్రబాబు చిన్నారి లాస్యను అభినందించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. "సంపద సృష్టించి పేదవారికి పంచి ఇచ్చే పెన్నిధికి ఒక పేద విద్యార్థి ఇచ్చే చిరుజ్ఞాపిక' అంటూ చిత్రంపై ఆ విద్యార్థిని రాసింది. ఇది చూసి ముగ్ధుడైన చంద్రబాబు చిన్నారి లాస్యను అభినం దించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. చంద్రబాబు నాయుడిని నేరుగా కలిసి తీపి జ్ఞాపికను అందజేయడంతో లాస్య ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. చంద్రబాబు నాయుడిని నేరుగా కలిసి తీపి జ్ఞాపికను అందజేయడంతో లాస్య ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.

## తప్పులన్నీ మీరు చేసి..
## కూటమి ప్రభుత్వంపై విమర్శలా?

**(మొదటిపేజి తరువాయి)** పోవడానికి మీరు కారణం కాదా జగన్.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "2022-23, 2023-24 సంవత్సరాలకు గాను ఇంధన సర్దుబాటు ఛార్జీలను ప్రజలపై మోపాలని డిస్కంలకు అనుమతి ఇచ్చింది మీరే కదా. తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల రక్తం తాగారు. అలాంటి మీరు చంద్రబాబు పాలనను విమర్శించడమేంటి? మీరు చేసిన తప్పిదాలతోనే కదా అనవసరంగా హిందూజా పవర్‌కు రూ.1200 కోట్లు కట్టాల్సి వచ్చింది. వైకాపా హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. పోలవరం పూర్తి చేస్తానన్నారు.. చేయలేదు. మూడు రాజధానులు నిర్మిస్తానని చెప్పి రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించారు. తప్పులన్నీ మీరు చేసి.. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడమేంటి?" అని ప్రశ్నించారు.

## జర్మనీ నుంచి ఇక ఏటా 90వేల వీసాలు

**(మొదటిపేజి తరువాయి)** చర్చించుకుంటున్నారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అమ్రేలి జిల్లాలోని లాఠీలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన ఆయన.. మనతో కలిసి అభివృద్ధిపథంలో నడిచేందుకు బ్రిక్స్ దేశాలు చొరవ చూపుతున్నాయన్నారు. భారత్‌లో పెట్టుబడులకు అవకాశం ఉందా? అని ప్రతి దేశం అడుగుతోందని ప్రధాని మోదీ తెలిపారు. మన దేశంలో గత వారం పర్యటించిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ కూడా భారతీయులకు ఏటా 90వేల వీసాలు ఇస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. అందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం మన చేతుల్లోనే ఉందన్నారు.

### రోడ్డు పక్కన కుప్పలు తెప్పలుగా కరెన్సీ నోట్లు.. ఎగబడి ఏరుకున్నారు.. కట్ చేస్తే

**వేల్పూర్ మండలం అంక్సాపూర్ జాతీయ రహదారిపై కరెన్సీ నోట్లు కనిపించాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు ఎగబడి మరీ ఆ నోట్లను ఏరుకున్నారు. ఆ తర్వాత సీన్ రివర్సయింది. డీటేల్స్ తెలుసుకుందాం పదండి...**



చాలా మందికి రకరకాల ఆశలు ఉంటాయి. అలా రోడ్డుపై నడుచుకుంటే వెళ్తుంటే.. పైసలతో నిండిన బ్యాగు దొరికితే బాగుండు అని చాలామంది అనుకుంటూ ఉంటారు. ఆ ఆశ ఆశగా మిలిగిపోతుంది తప్ప.. రూపాయి బిళ్ల కూడా దొరికవు కొందరికీ. ఇక్కడ అలాంటి సీన్ నిజమైందండోయ్. రోడ్డుపై పోతుండగా ఐదువందల నోట్లు కుప్పలు తెప్పలుగా కనిపించినయ్.. ఇక ఊకుంటారా చెప్పండి..బండ్లు ఆపి మరీ దొరికినోళ్లు దొరికనట్లు మస్త్ ఏరుకున్నారు.. ఆ తర్వాత ఏం జరిగిందో తెలుసుకుందాం పదండి. దేవుడు చాలా చెడ్డోడు జానకీ.. ఐదు వందల నోట్లు రోడ్ల మీద కుప్పలు తెప్పలుగా కనిపించినయ్ అని సంబరపడి తెచ్చుకున్నంతసేపు పట్టలేదు ఆ ఆనందం ఆవిర్వడానికి. ఎందకంటే.. అవి నకిలీ నోట్లు అని.. నిశితంగా చూస్తే అర్థమైంది. నిజామాబాద్ జిల్లా వేల్పుర్ మండలం అక్సాంపూర్ ఊరి శివారులో రొడ్డు పక్కన వంద రూపాల నోట్లు..ఐదు వందల నోట్లు చెట్ల కింద ఆకులు రాలి పడ్డట్టే కింద కనిపించినయ్. అటు వైపు వెళ్లే జనాలు పరుగులు తీస్తూ మరీ ఎగబడి ఎరుకున్నారు ఆ నోట్లని. మన పంట పండిందిరా అనుకుని ఆ నోట్లన్నీ జేబుల్లోకి నింపుకున్నారు.. తీరా నోట్లన్ని ఏరుకోని వాటిని తీక్షణంగా చూస్తే తెలిసింది అవి ఉత్త దొంగనోట్లని. దీంతో వాళ్ల ఆశలన్నీ ఆవిరయ్యాయి. జనాల ఆశల గురించి చెప్పేది ఏముంది కానీ.. అన్ని నకిలీ నోట్లు అక్కడ ఎవ్వరు తెచ్చి పడేశారు అనేదే పెద్ద డౌట్.. అంటే ఆ ఏరియాల ఏమన్న నకిలీ నోట్ల దందా నడుస్తుందా ..? లేదా పిల్లలు ఎవరన్నా ఆడుకుని ఆ నోట్లను అక్కడ పడేశారా? ఆయా కోణాల్లో ఎంక్వైరీ చేస్తున్నారట పోలీసులు.

## ఏపీలో ఆమ్రపాలికి కీలక బాధ్యతలు..

**(మొదటిపేజి తరువాయి)** బాధ్యతల నుంచి ఎం.ఎం.నాయక్‌ను రిలీవ్ చేశారు. ఆరోగ్యం కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్‌గా వాకాటి కరుణను నియమించారు. జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా వాకాటి కరుణకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ జి.వాణిమోహన్‌ను బదిలీ చేసి.. సాధారణ పరిపాలన శాఖలో సర్వీసుల వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం ఆ బాధ్యతలు చూస్తున్న పోల భాస్కర్‌ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా.. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ ఐఏఎస్, ఐపీఎస్‌లకు ఏపీకి వెళ్లాలని.. ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది డీవోపీటీ. అయితే డీవోపీటీ ఉత్తర్వులపై స్టే కోరుతూ ఏపీ కేడర్ ఐఏఎస్‌లు ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణిప్రసాద్ దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. ఐఏఎస్‌ల పరిపాలనా వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకుంటే.. ముగింపు ఉండదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే ఏపీలో రిపోర్ట్ చేయగా.. పలువురు అధికారులకు పోస్టింగ్‌లు ఇస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

## అధికారులపై స్వామీజీ ఆరోపణలు సరికాదు: తితిదే

**(మొదటిపేజి తరువాయి)**

ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఆ రోజు ఇంతమందికి దర్శనం కల్పించడం సాధ్యం కాదని ఆ సంఖ్యను తగ్గించాలని అధికారులు కోరారు. స్వామీజీ అడిగిన వారందరికీ శ్రీవారి దర్శనం టిక్కెట్లు ఇవ్వలేదనే కోపంతో మీడియా ఎదుట అధికారులపై ఆయన ఆరోపణలు చేశారు" అని తితిదే ప్రకటనలో పేర్కొంది.

## సముద్రంలో ఎదురీత..

**వాయుగుండం, తుఫాన్లంటేనే మత్స్యకారుల్లో భయం భయం**

మత్స్యకారులకు సముద్రమే దిక్కు.. ప్రాణాలను పణంగా పెట్టి చేపల వేట కోసం ఉప్పొంగుతున్న సముద్రంలో ఎదురీదుతుంటారు. అంత రిస్క్ తీసుకుంటేనే వారికి రెండు పూటల తిండి దొరుకుతుంది. చేపల వేట జీవన్మరణ సమస్యగా ఉంటుంది. ఇటీవల కాలంలో సముద్రంలో మత్స్య సంపద తగ్గడంతో వీరి పరిస్థితి మరింత అగమ్యగోచరంగా తయారైంది. వేటకు వెళ్లిన జాలర్లు వట్టి చేతులతో తిరిగి రావాల్సి వస్తున్నది. దీనికితోడు అల్పపీడనాలు వారాలు, నెలల తరబడి వేటకు వెళ్లకుండా చేస్తున్నాయి. దీంతో మత్స్యకార కుటుంబాల పరిస్థితి ఒడ్డున పడ్డ చేపల్లా తయారైంది. ఉమ్మడి ప్రకాశం జిల్లా సముద్ర తీరంలోని 10 మండలాల్లో 74 గ్రామాలకు చెందిన 70 వేల మంది మత్స్యకారులు వేటనే జీవనాధారంగా జీవిస్తున్నారు. మత్స్యశాఖ గుర్తింపు పొందిన 42 మెకనైజ్డ్ బోట్లు, 2వేల 5వందల మోటారు బోట్లు ఉండగా.. మరో 1650 సంప్రదాయ పడవలున్నాయి. రెండు నెలల క్రితం సముద్రంలో చేపలు గుడ్లు పెట్టే సమయం కావడంతో వేట నిషేధించారు. దీంతో వీరంతా 45 రోజుల పాటు జీవనోపాధిని కోల్పోయారు. గుర్తింపు పొందిన బోట్లు, పడవలపై వేట సాగించే వారికే ఏటా కరువు భత్యం చెల్లిస్తుండటంతో మిగతా వారు ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాకుండా వృద్ధులకు ఫించన్ వచ్చే కుటుంబాలకు ప్రభుత్వం అందించే మత్స్యకార భరోసా ఆర్థిక సాయం అందటం లేదు. ఈ పరిస్థితిలో వరుసగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనాల కారణంగా మళ్లీ వేటకు వెళ్లలేని దుస్థితి రావటంతో గంగపుత్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. వరుస అల్పపీడనాల కారణంగా తమను వేటకు వెళ్లవద్దంటున్న అధికారులు ఇటు ఇళ్లలోకి నీళ్లు వచ్చి ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని కొత్తపట్నం పల్లెపాలెం మత్స్యకారులు వాపోతున్నారు. చేపల వేట నిషేధం సమయంలో తమకు గత ఏడాది చెల్లించాల్సిన మత్స్యకార భరోసాను ఇంతవరకు చెల్లించలేదని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి పరస్థితిలో వేట బాగా సాగితే బాగుండేదని, కానీ చేపలు కూడా అంతంతమాత్రంగానే పడుతున్నందున ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని తమ జీవితాలు అల్పపీడనాల సమయంలో మరింత దుర్భరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుస తుఫాన్లు, అల్పపీడనాల కారణంగా తీవ్రంగా నష్టపోతున్న మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని మత్స్యకారుల సంఘం నేతలు డిమాండ్ చేస్తున్నారు. మత్స్యకారుల భరోసా పథకాన్ని నీరుగార్చి ఇంతవరకు విడుదల చేయలేదని ఆరోపిస్తున్నారు. మరోవైపు అల్పపీడనాల సమయంలో వేటకు వెళ్లలేని వారు వ్యాపారుల దగ్గర అప్పు చేయడంతో తక్కువ ధరలకే చేపలు అమ్ముకోవాల్సి వస్తుందని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మత్స్యకార కుటుంబానికి పాతిక కిలోల బియ్యం, కందిపప్పు, నూనె తదితర నిత్యావసరాలను అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

### దుర్గమ్మా నీ దర్శనానికి వస్తే..
# 4వ అంతస్థు కిటికీలో నుంచి పడి 4 ఏళ్ల చిన్నారి మృతి

**విజయవాడ మాచవరంలో విషాదం చోటుచేసుకుంది. ఓ హెూటల్‌లో పైనుంచి పడి నాలుగేళ్ల చిన్నారి చనిపోయింది. ఆడుకుంటూ నాలుగో అంతస్తు నుంచి జారిపడింది చిన్నారి. చిన్నారి చనిపోవడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోయారు.**

అప్పటివరకు అన్నతో కలిసి దొంగా పోలీస్ ఆడుకున్న ఆ పాప.. అంతలోనే విగతజీవిగా మారిపోయింది. ముద్దు ముద్దు మాటలతో.. తమ కళ్ల ముందు నవ్వుతూ తిరుగుతున్న పాప ఆకస్మాత్తుగా మరణించడంతో.. తల్లింద్రులు గుండెలు అవిసేలా రోదించారు. విజయవాడ మాచవరంలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ హెూటల్‌లో ఆడుకుంటున్న పాప.. 4వ ఫ్లోర్ రూమ్‌లోని కిటికీ నుంచి ప్రమాదవశాత్తూ పడిపోయి మృతి చెందింది. కనకదుర్గ దర్శనం కోసం విశాఖ నుంచి విజయవాడ వచ్చిన ఆ పాప కుటుంబానికి జీవిత కాల విషాదం మిగిలింది. చిన్నారి చనిపోవడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోయారు. పాప డెడ్‌బాడీని మార్చురీ తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖకు చెందిన నాగరాజు కుటుంబం



శ్రీశైలం వెళ్తోంది. నాగరాజుకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. దారి మధ్యలో విజయవాడ దుర్గమ్మ దర్శనం చేసుకోవాలని అనుకున్నారు. నగరంలోని మాచవరంలోని ఓ హెూటల్‌లో బస చేసేందుకు దిగారు. అయితే రాత్రి సమ యంలో అన్నాచెల్లెల్లు ఇద్దరూ.. గేమ్ ఆడుకుం టుండగానే.. దాక్కునేందుకు 4 ఏళ్ల చిన్నారి కిటికి డోర్ తెరుస్తూ.. ఆ ప్రయత్నంలోనే ప్రమాదవశాత్తు కిటికీ నుంచి జారి కింద పడిపోయి.. స్పాట్‌లోనే మృతి చెందింది. సమాచారం అంద గానే హుటాహుటిన స్పాట్‌కు చేరుకున్న మాచవరం పోలీ సులు ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

### హర హర అంటే బుడ బుడ మంటూ
## కోనేరులో నీరు బయటకు వస్తుంది

**ఈ ఆలయం ఎక్కడ ఉందో తెలుసా..?**

**ఆ పరమశివుడే అక్కడ స్వయంభుగా కొలువయ్యాడని నమ్మిన స్థానికులు స్వామివారి విగ్రహాన్ని బయటకు తీసి విరిగిన భాగాన్ని అతికించినట్టు చెబుతారు. ఇప్పటికీ లింగాకారంలో కొంత భాగం ఒక పక్క విరిగినట్లుగా, దానిని తిరిగి అతికించినట్లుగా స్పష్టంగా కనిపిస్తుంది. అంతేకాక అతికించిన భాగం నుంచి చమరిస్తున్నట్లుగా భక్తులకు కనిపిస్తుంది.**

**ఏలూరు :** చీకటిలో ఉన్న వస్తువును మనిషి తన సాదారణ కళ్ళతో చూడలేడు. అలా అని అక్కడ వస్తువు ఏమి లేదని చెప్పటం తర్కానికి నిలవదు. ఎందుకంటే దానికి రెండు పార్శ్వాలు ఉంటాయి. అలాగే మన కళ్ళు చూడలేనివి, తార్కిక వాదనలకు సమాధానం




దొరకనివి చాలానే ఈ భూమి పైన ఉన్నాయి. సైన్సు కొన్నిటికి సమాదానం చెబితే మరికొన్నింటిపై సమాదానాలు దొరకని పరిస్థితి కనిపిస్తుంది. ముఖ్యంగా హిందూ దేవాలయాల్లో ఎంతో విజ్ఞానం దాగి వుంది. వాటి నిర్మాణ విషయంలో ఎన్నో రహస్యాలు దాగి ఉన్నాయి. ఇలాంటి వాట్లో ఇపుడు ఏలూరు జిల్లాలో ఉన్న ఒక ప్రముఖ ఆలయం, అక్కడి విశేషాల గురించి ఇపుడు తెలుసుకుందాం.. ఆలయాలు గత పూర్వ చరిత్రకు, వైభవానికి ఆనవాలుగా చెబుతుంటారు. కొన్ని ప్రసిద్ధ ఆలయాల్లో ఎన్నో వింతలు, మరెన్నో మహిమలు చూస్తుంటాం, వింటాము.. ఇప్పుడు మనం చెప్పుకోబోయే ఆలయంలో కూడా సరిగ్గా అలాంటి వింత సంఘటన భక్తులను భక్తి పారవశ్యంలో కట్టిపడేస్తుంది. ఏలూరు జిల్లా కలిదిండిలో అతి ప్రాచీన దేవాలయం ఒకటి ఉంది. ఆ ఆలయం పేరు పాతాళ భోగేశ్వర స్వామి ఆలయం.. అయితే అక్కడ శివుడు లింగాకారంలో స్వయంభుగా కొలువై ఉన్నాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆలయ ప్రాంగణంలో పవిత్రమైన కోనేరు ఉంది. ఆ కోనేరులో పంచబుగ్గలు ఉన్నాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామిని దర్శించిన అనంతరం కోనేరు వద్దకు వెళ్లి హరహర అంటే చాలు ఆ వింత భక్తుల కంట పడుతుంది. ఎవరైతే భక్తులు కోనేరు వద్దకు చేరుకుని హరహర అంటారో కోనేరులోని పంచ బుగ్గల నుంచి నీరు బుడబుడా అని శబ్దం చేస్తూ పైకి వస్తుంది. ఆ వింతను చూసిన స్థానికులు ఆ భోగేశ్వర స్వామి మహిమగా కీర్తిస్తూ ఉంటారు. అయితే ఈ ఆలయానికి ఎంతో ప్రాచీన చరిత్ర ఉంది. ఈ ఆలయం కలిదిండికి తూర్పు ఆగ్నేయంలో నిర్మించబడి ఉంది. వేంగిరాజు రాజరాజ చోళుడు పరిపాలించిన సమయంలో ఈ దేవాలయం నిర్మించినట్టుగా స్థల పురాణంలో చెప్పబడింది. రాజ రాజ చోళుడు కుమారుడు రాజరాజ నరేంద్రుని కాలంలో ఒక రైతు నాగలితో పొలందున్నుతుండగా భూమిలో నాగలి కర్రుకు లింగాకారంలో ఉన్న శిల కనిపించింది. కొంత భాగం అది విరిగి అక్కడి నుండి రక్తం వరదలా పారింది. దీంతో ఆ పరమశివుడే అక్కడ స్వయంభుగా కొలువయ్యాడని నమ్మిన స్థానికులు స్వామివారి విగ్రహాన్ని బయటకు తీసి విరిగిన భాగాన్ని అతికించినట్టు చెబుతారు. ఇప్పటికీ లింగాకారంలో కొంత భాగం ఒక పక్క విరిగినట్లుగా, దానిని తిరిగి అతికించినట్లుగా స్పష్టంగా కనిపిస్తుంది. అంతేకాక అతికించిన భాగం నుంచి చమరిస్తున్నట్లుగా భక్తులకు కనిపిస్తుంది. ఈ ఆలయం కలిదిండికి 3 మైళ్ళ దూరంలో పొలాల మధ్య ఏకాంతంగా ఉంటుంది.. అక్కడి నుంచి విగ్రహాన్ని గ్రామంలోకి తీసుకువచ్చేందుకు స్థానికులు ప్రయత్నించినా అది సాధ్యం కాలేదు. అంతేకాక స్వామివారు ఓ భక్తుని స్వప్నంలో సాక్షాత్కారమై కోడికూత, రోకటిపోటు వినలేనని, కనుక నా ఆలయాన్ని అక్కడే నిర్మించమని కోరినట్టుగా చెబుతారు. ఆ తరువాత కాలంలో లింగాకారం లభించిన చోటనే ఆలయ నిర్మాణం చేశారు. అంతేకాక ఆలయ ధ్వజస్తంభంపై స్వామివారి పాదాలు కూడా భక్తులకు కనిపిస్తాయి. పూర్వం వర్షాకాలంలో జోరున వర్షం కురుస్తుండటంతో స్వామివారి నిత్యార్చనకు ఆలస్యం అవడంతో స్వామివారు ధ్వజస్థంభం ఎక్కి చూచి అర్చకుల రాకను గమనించి ధ్వజస్థంభంపై నుండి దూకటంతో స్వామివారి పాదాల గుర్తులు ఏర్పడినట్లు ఆలయ స్థల పురాణంలో చెబుతారు. నేటికి కూడా ఆ పాద గుర్తులు భక్తులు ప్రత్యక్షంగా చూస్తున్నట్లు అర్చకులు చెబుతున్నారు. ప్రతి ఏటా మాఘ బహుళ ఏకాదశి నుండి అమావాస్య వరకూ శ్రీ పార్వతీ సమేత పాతాళ భోగేశ్వరస్వామి వారికి పాంచాహ్నిక దివ్య కళ్యాణ మహెూత్సవాలు అత్యంత వైభవంగా ఇక్కడ జరుపుతారు.

## ఫాంహౌస్ ఘటన వెనుక కుట్ర ఉంది..

**హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు..**

**దమ్ముంటే రాజకీయంగా కొట్లాడాలి కానీ..పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ బీఆర్ఎస్ హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ కుట్రలను బయటపెట్టినందుకే కేటీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేశారన్నారు.**



జన్వాడలోని ఓ విల్లాలో జరిగిన పార్టీ తెలంగాణ రాజకీయాలను హీటెక్కి స్తోంది.. పార్టీలో భారీగా విదేశీ మద్యాన్ని పట్టుబటడం.. డ్రగ్స్ వినియోగించినట్లు ఒకరికి పాజిటివ్ తేలడంతో పోలీసులు విచారణను వేగవంతంచేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫాంహౌస్ ఘటన వెనుక ప్రభుత్వ కుట్ర ఉందంటూ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన హరీష్ రావు.. దమ్ముంటే రాజకీయంగా కొట్లాడాలి కానీ..పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ మండిపడ్డారు. తనపై కూడా విచారణ జరుపుతున్నారని.. మూసీ కుట్రలను బయటపెట్టినందుకే కేటీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేశారంటూ పేర్కొన్నారు. అసలు పార్టీ జరిగింది ఫామ్‌హౌస్ కాదు.. రాజ్ పాకాల కొత్తగా కట్టిన ఇల్లు అని హరీష్ రావు పేర్కొన్నారు. డ్రగ్స్ పార్టీ, రేవ్ పార్టీ అని మాట్లాడుతున్నారని.. లీకులు ఇస్తూ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారంటూ పేర్కొన్నారు. రేవ్ పార్టీలో పిల్లలు, వృద్ధులు ఉంటారా? అని ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుర్కొనలేకనే.. కేటీఆర్ పై బురద జల్లుతున్నారని తెలిపారు. ఫాంహౌస్ ఫంక్షన్ లో కేటీఆర్ సతీమణి లేరన్నారు. కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలు గమనిస్తున్నారన్నారని.. సీఎం రేవంత్ రెడ్డికి విజన్ లేదంటూ హరీష్ రావు పేర్కొన్నారు. రేవంత్ సొంత నియోజకవర్గంలో కూడా ప్రజలు రోడ్డెక్కుతున్నారన్నారు. బండి సంజయ్ తనస్థాయికి తగ్గించుకుని మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలకు BRS భయపడదన్నారు. హత్యా రాజకీయాలపై కాంగ్రెస్ ఎమ్మెల్సీనే రోడ్డు మీదకొచ్చారని, పోలీసుల మీదనే నిర్బంధాలు పెట్టిన ఘనత రేవంత్ రెడ్డిది అంటూ హరీష్ రావు పేర్కొన్నారు. పోలీసులే రోడ్డు మీదకు రావటం చరిత్రలో మెదటసారని.. వివరించారు. రుణమాఫీపై ప్రశ్నించినందుకు రేవంత్ రెడ్డి తనను బాడీ షేమింగ్ చేశారని.. సీఎం వికృతమైన వైఖరిని చూస్తు ప్రజలు విస్తుపోతున్నారన్నారు. ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు కాదు.. 20వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని రాహుల్ గాంధీని తీసుకొని అశోక్ నగర్ కు వచ్చే దమ్ము రేవంత్ కు ఉందా? అంటూ హరీష్ రావు ప్రశ్నించారు. 15వేలు సంగతి అటుంచితే.. ఉన్న పది వేల రైతుబంధు కూడా లేకుండా చేసిన ఘనత రేవంత్ ది అంటూ ఎద్దేవా చేశారు.


### పంచాయతీ అనుమతి లేని

# ఎర్రమట్టి త్రవ్వకాలు..!

**పట్టించుకోని రెవెన్యూ అధికారులు..? గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్**

**పెద్దకడబూర్ అక్టోబర్ 28 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని కల్లుకుంట గ్రామంలో అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్ర మట్టి త్రవ్వకాలు జరగడంతో గ్రామ సర్పంచ్






సోమవారం మండిపడ్డారు.గత మూడు రోజుల నుంచి అక్రమంగా ఎర్రమట్టి త్రవ్వకాలు జోరుగా జరుగుతున్నాయని పంచాయతీకి సంబంధించిన ఎర్ర మట్టినీ ఎలా తరలిస్తారని తరలిస్తే మాత్రం కచ్చితంగా ఎస్సై నిరంజన్ రెడ్డికి ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామని గ్రామ సర్పంచ్ తెలిపారు ఇష్టానుసారంగా గ్రామంలో ఎవరికి వారే అక్రమంగా తరలిస్తే మాత్రం ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్ మాట్లాడుతూ గ్రామంలో రోజురోజుకు విచ్చలవిడిగా ఎర్రమట్టి త్రవ్వకాలు జరగడంపై గ్రామ సర్పంచ్ మండిపడ్డారు గ్రామ పంచాయతీకి పర్మిషన్ లేకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా కల్లుకుంట విలేజ్ నుంచి ఇతర విలేజ్ వాళ్లు కూడా అక్రమంగా ఎర్రమట్టిని తీసుకెళ్తున్నాడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులు ,మరియు పంచాయతీ సెక్రెటరీ, మూడు పూలు ఆరు కాయలుగా ముట్టడంతో చూస్తూ చూడకుండా పట్టించుకోలేకుండా వ్యవహరిస్తున్నారని గ్రామ సర్పంచ్ ప్రజా ప్రతినిధులకు సోమవారం పత్రిక ద్వారా ఆయన తెలియజేశారు.

## అట్టహాసంగా లేపాక్షి ఫౌండేషన్ ఆవిష్కరణ



**హిందూపురం అక్టోబర్ 28సూర్య న్యూస్** ఉమ్మడి అనంతపురం జిల్లా యువకవులు వడ్డి సుధాకర్,చిన్నారి అనిల్ కుమార్, జి అశోక్ కుమార్, డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోతున్న లేపాక్షి ఫౌండేషన్ ఆవిష్కరణ ఉత్సవం ఆదివారం అట్టహాసంగా విజయవాడలోని విజయవాడ బుక్ ఫెస్టివల్స్ సొసైటీ నందు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జానపద కళల తొలి అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ హాజరై సంస్థను ఆవిష్కరించగా అతిథులుగా గోళ్ల నారాయణరావు ,మద్దుల విజయలక్ష్మి, పాల్గొన్నారు .వడ్డీ సుధాకర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో లేపాక్షి ఫౌండేషన్ తరపున అనేక సాహిత్య , సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కవులు రచయితలు సాహితీ మిత్రులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

### అన్న దానసత్రానికి 40వేలు విలువ చేసే

## బియ్యం పాకెట్స్ అందజేత



**హిందూపురం అక్టోబర్ 28 సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి శ్రీ దుర్గా పాపనేశ్వర వీరభద్ర స్వామి అన్నదాన సత్రానికి కర్ణాటక రాష్ట్రానికి చెందిన చిక్కబలాపూర్ వాసులు ఆదివారం 35 ప్యాకెట్ల బియ్యము అందజేసినారు. సుమారుగా 40000 వేలు విలువ చేసే35 బియ్యం ప్యాకెట్లు అందజేసినారు.ఈ సందర్భంగా బియ్యం పంపిణీ చేసిన దాతలను అన్నదాన సత్రం కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో కేల్ నారాయణప్ప, కె ఆర్ అనిల్ కుమార్, జీ వి గంగాధర్,శ్రీనివాస్ మూర్తి. వెంకటేష్, పాపన్న,కమిటీ సభ్యులు వెచ్చమ్ రవి,ఉప్పరపల్లి వీరన్న, రాంప్రసాద్,ఆనంద్ రెడ్డి, నల్లమారి హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రకృతి వ్యవసాయ బుక్ లెట్స్ లను ఆవిష్కరించిన

## జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

**కర్నూలు అక్టోబర్ 28సూర్య న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ బుక్ లెట్స్ ను కలెక్టర్ పి రంజిత్ బాషా ఆవిష్కరించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రచురించిన పకృతి వ్యవసాయానికి సంబంధించిన బుక్



లెట్స్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాచారాన్ని మరింత మెరుగ్గా వ్యాప్తి చేసేందుకు రైతు సాధికార సంస్థ వారు హ్యాండ్ బుక్ లెట్స్, ప్యాకెట్ బుక్ లెట్స్ లను ప్రచురించడం జరిగిందని అన్నారు. ప్రచురించిన ఈ బుక్ లెట్స్ ను జిల్లాలోని 25 మండలాలలో గల 141 రైతు సేవ కేంద్రాలకు, మరియు 247 గ్రామ ఐక్య సంఘాలలోని మహిళా రైతులకు అందేలా చూడాలన్నారు. రైతులందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించేందుకు అవసరమైన రీతిలో NF(Natural farming) యొక్క సార్వత్రిక సూత్రాలు, సప్త సూత్రాలు, ఏ గ్రేట్, ఏటీఎం, కషాయాల తయారీ విధానం వంటి వాటిని ఈ బుక్ లెట్స్ లో రైతులందరికీ అర్థమయ్యే రీతిలో ప్రచురించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, జిల్లా రెవెన్యూ అధికారి సి వెంకటనారాయణమ్మ, జిల్లా వ్యవసాయ అధికారిని పి ఎల్ వరలక్ష్మి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ చంద్రశేఖర్, DLMP లక్ష్మయ్య MMTL వంశీకృష్ణ, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సందీప్ కుమార్, నాచురల్ ఫామింగ్ అసోసియేట్స్ మల్లికార్జున, బాసిద్,జగదీష్, భుజేశ్వరుడు, శ్వేత, అరుణ DPMU ప్రకృతి చేసి సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదుతో ప్రతి ఒక్కరికి కొండంత అండ

**గోరంట్ల అక్టోబర్ 28 సూర్య న్యూస్** ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వ నమోదు చేసుకోవాలని తద్వారా తెలుగుదేశం పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మఅన్నారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం గోరంట్ల పట్టణ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ అంటే ప్రాణం పెట్టే నిజాయితీ, సత్తా గల కార్యకర్తలు ఒక్క తెలుగుదేశం పార్టీకే సొంతం అని కార్యకర్తల కుటుంబ సంక్షేమాన్ని బాధ్యతగా భావించినపార్టీ తెలుగుదేశం పార్టీ అని,వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకుంటే ఐదులక్షల ప్రమాద బీమాతో పాటు కుటుంబ సభ్యులకు విద్య, వైద్య, ఉపాధి కోసం సాయం అందించనుంది తెలుగుదేశం పార్టీ కావున ప్రతి ఒక్క



తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కార్యకర్తల సంక్షేమం చూసే మన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలలో రికార్డు సృష్టించేలా పనిచేద్దామని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి,బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్,మాజీ సర్పంచ్ నరేష్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్,నిమ్మల శ్రీధర్, ఉత్తం రెడ్డి, బెల్లాల చెరువు చంద్ర, కురుమల జయరాం, వార్డు సభ్యులు నాగరాజు, పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి షేక్ అజంతుల్లా, సుబ్బారెడ్డి, కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, మామిడికాయల హరిప్రసాద్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ లో చేరిన సిపిఎం నాయకులు

**హిందూపురం అక్టోబర్ 28సూర్య న్యూస్** పట్టణంలోని సిపిఐ తాలూకా కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం వేమయ్య యాదవ్ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీలో పనిచేస్తున్న




పరిగి మండల నాయకుడు లింగారెడ్డి మరియు గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ రామకృష్ణ మరియు చిలమత్తూరు మండల సిఐటియు అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తదితరులు సిపిఐ పార్టీలో చేరడం జరిగింది. వారికి సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య కండువ వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈకార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యదర్శి హిందూపురం వినోద్ కుమార్ , సిపిఐ కార్యవర్గ సభ్యులు కె.వి చలపతి,చౌలురు రవికుమార్, సమీవుల్లా, కమల్ భాష, చిలమత్తూరు సిపిఐ మండల పార్టీ నాయకుడు గోవింద్ రెడ్డి,నూర్ మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

### గుంతకల్లు తహసీల్దార్ కార్యాలయానికి

## ఐఎస్ఓ సర్టిఫికేట్ గుర్తింపు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ చేతులమీదుగా ఐఎస్ఓ సర్టిఫికేట్ తహసీల్దార్ కు అందజేత**

**గుంతకల్లు అక్టోబర్ 28 సూర్య న్యూస్ :** గుంతకల్లు మండల తహసీల్దార్ కార్యాలయానికి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు లభించింది.గుంతకల్లు




పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో సోమవారం గుంతకల్లు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ చేతులమీదుగా తహసీల్దార్ రమాదేవికి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ %×ూా% 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు లభించడం ఎంతో గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఇందుకు బాగా పని చేసిన తహసిల్దార్ కార్యాలయం సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఏ ప్రభుత్వ కార్యాలయానికైనా అయినా %×ూా% 9001:2015 సర్టిఫికేట్ ను పొందాలంటే 39 రకాల ప్రమాణాలు అవసరం అవుతుండగా, ఐఎస్ఓ ప్రతినిధులు వచ్చి అన్ని రకాల ప్రమాణాలు ఉన్నాయని హైదరాబాదులోని గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు గుంతకల్లు తహసిల్దార్ కార్యాలయానికి %×ూా% 9001:2015 సర్టిఫికేట్ ను అందించడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ నారాయణస్వామి, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ షేక్షావలి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే

## సుజనా చౌదరి ఆపన్న హస్తం

**విజయవాడ అక్టోబర్ 28 సూర్య న్యూస్** భవానిపురం 40 వ డివిజన్ పరిధిలోని లారీ డ్రైవర్ పెనుబోతుల రాంబాబు 48 ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. మృతునికి



ఇద్దరు పిల్లలు. నిరుపేదలైన రాంబాబు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని 40 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పి వి చిన్న సుబ్బయ్య ఎమ్మెల్యే సుజనాను కోరగా తక్షణమే ఆర్థిక సాయం అందజేయాలని తమ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు.మృతుని భార్యకు ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే సుజనాకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

### కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు అక్టోబర్ 28 సూర్య న్యూస్ :** పట్టణం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ని




గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి మర్యాదపూర్వకంగా కలిసి గుంతకల్లు నియోజకవర్గం లోని పలు సమస్యల గురించి కలెక్టర్ కి వివరించారు.ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో తారు రోడ్లు ,మట్టి రోడ్లు,బిటి రోడ్లు మొదలగునవి వేసి గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. అలాగే కలెక్టర్ మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని హామీ ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ 2019 లో ఆక్రమణకు గురైన స్థలాలను వెంటనే పరిశీలించి నిజమైన లబ్ధిదారులకు పంచిపెట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఒక్కొక్కరు దోని ముక్కల రోడ్ నందు 30,40 పట్టాలు కబ్జా కి గురయ్యాయని వాటిని పరిశీలించాలని కలెక్టర్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డా. బి ఎస్ కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, మాజీ ఎంపీపీ ప్రతాప్ నాయుడు,తలారి మస్తానప్ప, పెంచలపాడు వెంకటేష్, డాక్టర్ పత్తి హిమబిందు,తదితర టిడిపి,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి అక్టోబర్ 28 సూర్య న్యూస్** మండలంలోని కమలపాడు రోడ్డు గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సాయి వరపు నాగరాజు, భార్య



నాగలక్ష్మి, కుమారుడు శశిధర్ వీరి కుటుంబం వారి పెళ్లి రోజు శుభ సందర్భంగా అగాపే ఆశ్రమంలోని వారికి అందరికీ ఉదయము టిఫిన్,మధ్యాహ్నం భోజనం సిద్ధపరిచారు.ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## 108 అంబులెన్స్‌లో...
## పండంటి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి

**ఆత్రేయపురం అక్టోబర్28 సూర్య న్యూస్:** 108 అంబులెన్స్ లోనే పండంటి బిడ్డకు ఓ తల్లి జన్మనిచ్చింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం గంటి గ్రామానికి చెందిన మహిళ కడలి క్రిష్ణ కుమారి (25) కి ప్రసవ నొప్పులు అధికమవడంతో 108



అంబులెన్సుకు కాల్ చెయ్యగా సిబ్బంది ఆమెను హాస్పిటల్ కు తరలిస్తుండగా, పురిటి నొప్పులు అధికమవడంతో అంబులెన్సు టెక్నీషియన్ జి. నాగరాజు డెలివరీ కండక్ట్ చెయ్యగా శిశువు ఎదురుకాళ్ళతో పేగు మెడకు చుట్టుకుని జన్మించడం జరిగిందని అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. ఎదురుకాళ్ళతో పుట్టడం వల్ల శిశువు ఆరోగ్య స్థితి విషమించడంతో టెక్నీషియన్ ఎంతో సమయస్ఫూర్తితో శిశువుకు అత్యవసర వైద్యం అందించడంతో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడడం జరిగిందన్నారు. తల్లిని, శిశువును తదుపరి వైద్య సహాయం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చడం చేసామన్నారు. ఈ సంఘటనలో రావులపాలెం108 అంబులెన్సు సిబ్బంది.ఈ.ఎం.టీ. గూడపాటి. నాగరాజు, పి.ల.ల్. ఓ.టి కుంచె.ప్రదీప్ పాల్గొన్నారు.

# నాసిన్ బిల్ కంపెనీల భూ నిర్వాసితులకు న్యాయం చేయాలి

**గోరంట్ల అక్టోబర్ 28 సూర్య న్యూస్** నా సన్ బెల్ కంపెనీల భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సోమవారం గోరంట్ల పట్టణ కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి సవితమ్మకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు విన్నవించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గోరంట్ల మండల పరిధిలోగల పాలసముద్రం గ్రామం, సోమందపల్లి మండలానికి చెందిన చిన్న బాబయ్య పల్లి కావేటి నాగేపల్లి గ్రామానికి చెందిన సుమారు 230 మంది భూ నిర్వాసితులు ఉన్నారని వీరిలో అధికంగా దళితులు మైనార్టీలే ఉన్నారని, భూములు కోల్పోయి ఉపాధి కోసం నాసన్ బెల్ కంపెనీల వద్ద పడి కాపులు కాస్తున్నారని కనీసం స్వీపర్ వాచ్మెన్ గా కూడా ఉపాధి కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపులో కూడా వ్యత్యాసాలు చూపారని దళితులకు రెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే



ఇచ్చి ఉన్నత వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే మండల సంగం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ మండల పరిధిలో గల ఎముకలు గుట్లపల్లి గ్రామం వద్ద ఉన్న జగనన్న కాలనీ పక్కన ఉన్న డంపింగ్ యార్డ్ ఉండటంతో కాలనీలో నివాసముంటున్న కాలనీవాసులు దుర్వాసన,పొగతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఈ డంపింగ్ యార్డ్ ను మార్చాలని కోరారు. ఈ సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత ఆధ్వర్యంలో మంత్రికి రాతపూర్వకంగా సమస్యలను తెలిపారు. స్పందించిన మంత్రి సవితమ్మ వెంటనే సదరు అధికారులు పిలిపించి సమస్యలను వెంటనేపరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘంనియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు,జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణ,తిప్పన్నా, భూ నిర్వాసితులు అచ్చమ్మ, రమీజమ్మ, వెంకట్రామిరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 29 అక్టోబర్, 2024

### అత్యంత భక్తిశ్రద్ధలతో...

## సంపూర్ణ భగవద్గీత పారాయణం

**కర్నూలు అక్టోబర్ 28సూర్య న్యూస్** భగవద్గీత సమస్త మానవాళిని ఉద్ధరించే గ్రంధరాజమని, మానవుడు మాధవుడుగా తనను తాను సముద్ధరించుటకు ఉపకరించే





గ్రంధమని తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి అన్నారు. విద్యాప్రకాశానందగిరి స్వామి గీతా ప్రచార సంఘం అధ్యక్షులు గీతారత్న పురస్కార గ్రహీత డి.వి.రమణ ఆధ్వర్యంలో కర్నూలు నగరం, సంకల్బాగ్ లోని గీతాప్రచార ధామం నందు "రమ ఏకాదశి" సందర్భంగా నిర్వహించిన భగవద్గీత సంపూర్ణ పారాయణ యజ్ఞం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు భగవద్గీతపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం కార్యవర్గ సభ్యులు సింహాద్రి రమేష్, ఇల్లూరి రమణ, జగన్నాధ గుప్తా మహా బలేశ్, విష్ణు సహస్రనామ సంఘం అధ్యక్షులు పుల్లారెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. భక్తులందరికీ ఏకాదశి మహాప్రసాదం అందించారు.

### 68వ SGF అండర్ 14 ఫుట్బాల్

## టోర్నమెంట్ ముగింపు

**విజేతగా వుమ్మడి అనంతపురం జిల్లా, రన్నర్ గా శ్రీకాకుళం జిల్లా**

**హిందూపురం అక్టోబర్ 28సూర్య న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కృషితో హిందూపురం పట్టణంలో AGF ఆండర్ 14 బాలుర బాలికల ఫుట్బాల్ క్రీడా




పోటీలు గత 3 రోజుల నుండి ఎంజీఎం క్రీడా మైదానంలో జరుగుతున్న నేపథ్యంలో నేడు జరిగిన ఫైనల్ పోటీ నందు బాలుర జట్టు విజేతగా అనంతపురం జిల్లా నిలిచింది. రన్నర్ గా శ్రీకాకుళం జిల్లా నిలిచింది. బాలికల జ్యోతి విన్నర్ గా అనంతపురం జిల్లాకి రావడం సంతోషదాయకం. ఆట ముగిసిన అనంతరం జరిగిన సమావేశంలో వారికి అతిథులు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఈ ఫుట్ బాల్ టోర్నమెంట్ కు ఆధిత్యమిస్తూ బాల బాలికలు, క్రీడాకారులకు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతి భోజన సౌకర్యం కల్పించి, క్రీడలు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండ జాగ్రత్తగా జరగడానికి సహకారం అందించారని వారు మేలు మరవమని తెలిపారు పాఠశాల స్థాయి నుంచి క్రీడాకారులు క్రీడల పట్ల మక్కువ పెంచుకొని వారి వారి స్థాయిలో రాణించి గొప్ప ప్రతిభను కనబరిచి భవిష్యత్తులో ఎదగాలని పేర్కొన్నారు పాఠశాల స్థాయి నుంచి ఇటువంటి క్రీడల్లో పిల్లలు భాగస్వామిలు కావాలని గొప్ప శిక్షణ పట్టుదలతో రాణిస్తే సాధించలేనిది ఏమీ లేదని గొప్ప లక్ష్యాలు సంకల్పంతో పిల్లలు ముందుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, హెచ్ఎం సామ్రాజ్యం, ఎంఈఓ గంగప్ప, జిల్లా సెక్రెటరీ మొరార్జీ యాదవ్, పరిశీలకులు అనిల్ నాయక్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నాయకులు శివన్న, సురేష్, ఎంజిఎం పిడీ లోకనాథ్, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పరిమళ, కౌన్సిలర్లు సతీష్ కుమార్,అయూబ్, నాయకులు అమర్ నాథ్,డైమండ్ బాబా, దుర్గా నవీన్, కింగ్ షఫీ,వాసు, చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో

## ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా

**హిందూపురం అక్టోబర్ 28సూర్య న్యూస్** విద్యార్థుల కు ఫీజు రి ఎంబర్స్మెంట్ అంద చేయాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ కు




వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు. పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించాలి. ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు 3 వేలకు పెంచాలి అని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ డిగ్రీ, ఇంజనీరింగ్,బి-ఫార్మసీ వంటి ఉన్నత మైన విద్యలో పెండింగ్లో ఉన్నటువంటి రియంబర్స్మెంట్ దాదాపుగా 3480 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉంది నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో సందర్భంగా అధికారం వస్తే నెల రోజుల్లో రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి గారు వాటి గురించి మాట్లాడడం లేదు ఇప్పటి 2024-2025 విద్య సంవత్సరం ప్రారంభమైనది 1,3,5 సెమిస్టర్ లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి సర్కిల్ వచ్చింది ఇప్పటికి కొన్ని ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యం పెండింగ్లో ఉన్న మొత్తం డబ్బు చెల్లించాలని విద్యార్థులకు ఒత్తిడి గురిచేస్తుంది కానీ ప్రభుత్వం డబ్బులు జమ చేయడం లేదు డబ్బు కట్టాలని విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నారు ఇప్పటికి అయినా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అయినా స్పందించకపోతే నవంబర్ 6వ తేదీన చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది అదేవిధంగా ఎన్నిక సందర్భంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం రద్దు చేసింది. నూతనంగా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పున ప్రారంభిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జరగబోయేటువంటి క్యాబినెట్ సమావేశంలో జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని హాస్టల్ విద్యార్థులకు నిత్యావసరాలు ధరలు కనుగొనంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ చదివే ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్సమెంట్ వర్తింపజేసేలా చూడాలని అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం వచ్చే విధంగా చూడాలని ఈ అంశంపై చర్చించాలని సందర్భంగా ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తుఉన్నాం, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు తరుణ్, పవన్, హసేన్,ఆఫ్రిద్, మూర్తి, అనుదీప్, మంజునాథ్, రంగనాథ్, భూతరాజు, సంతోష్, రఘు, కిరణ్, సురేష్, సుదర్శన్, తిప్పేస్వామి, వినయ్, రోహిత్,తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### వైద్యం, విద్యకు పెద్దపీట వేస్తున్నరు...బడుగు బలహీనవర్గాలకు భరోసాగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం

### పలువురు బాధితులకు రూ.6.18 లక్షల సీఎంఆర్ఎఫ్ నిధులు అందజేత :మంత్రి డాక్టర్ నారాయణ







**నెల్లూరు అక్టోబర్ 29 సూర్య న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణా భివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరులో ని గోమతి నగర్‌లో ఉన్న మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి నారాయణ సోమవారం డివిజన్ టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానికంగా డివిజన్లలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఆయా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని మంత్రి సూచించారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన నిధులను బాధిత కుటుంబాల వారికి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ అందుకున్న వారిలో సిటీ నియోజకవర్గానికి చెందిన కొండూరు శివప్రసాద్ రూ.2,39,321, కాసిరెడ్డి చిన్నపరెడ్డి రూ.1,08,600, కందుకూరు శ్రీనివాసచార్యులు రూ.1,18,881, యల్లాల పెంచలయ్య రూ.76,304, నాయుడు సుజన రూ.75,000 వంతున మొత్తం రూ.6,18,106 నిధులను అందుకున్నారు. బాధిత కుటుంబాల వారంతా మంత్రి నారాయణ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం కూటమి ప్రభుత్వం అందిస్తోందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

### ర్యాలీ జగన్మోహిని కేశవ శివాలయం

## హుండీల లెక్కింపు

**ఆత్రేయపురం అక్టోబర్28 సూర్య న్యూస్** ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి, ఉమా కమాండలేశ్వర స్వామి ఆలయ హుండీలను సోమవారం లెక్కించారు. ఐదు బుధవారాలు



చేస్తే చాలు కోరిన కోర్కలు తీర్చే కలియుగ దైవంగా పిలవబడే ర్యాలీ గ్రామం ప్రముఖ పుణ్యక్షేత్రమైన ముందు పురుషరూపం వెనుక స్త్రీ రూపం కలిగిన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ హుండీలను లెక్కించుగా 7 నెలలకు,ప్రధాన హుండీల, ద్వారా రూ. 8,84,347 లు,అన్నదాన హుండీల ద్వారా రూ. 75,750. మొత్తం రూ.9,60,097-లు ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు. అలాగే ఉమా కమాండలేశ్వర స్వామి శివాలయం హుండీలను లెక్కించగా ఏడు నెలలకు2,48,001 రూపాయలు భక్తులు కానుక రూపంలో చెల్లించుకున్నారన్నారు. ఏ హుండీల తనిఖీదారులుగా రాజమహేంద్రవరం ధర్మదాయ శాఖ అధికారి టి.వి.ఎస్.ఆర్. ప్రసాద్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శ్రీనివాస్, దత్తు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించండి

**పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి**



**కొత్తపేట అక్టోబర్ 28 సూర్య న్యూస్:** త్వరలో పట్టబద్రుల ఎన్నికలు జరగనుండడంతో నూతనంగా పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయించవలసినదిగా కొత్తపేట మండల టిడిపి నాయకులు విజ్ఞప్తి చేశారు. కొత్తపేట మండలంలోని వానపల్లి బిళ్లకూరు మోడేకూరు అవిడి పలివెల గ్రామాలకు కంఠంశెట్టి శ్రీనివాస్ పల్లి ఏసు రెడ్డి తాతాజీ గుబ్బల మూర్తి సిద్దాబత్తుల బహుదూర్ తదితరులు గ్రామాలకు వెళ్లి గ్రామాలలో ఉన్న నాయకులను కలిసి నమూనా పత్రాలను వారికి అందించారు. పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించడానికి రానున్న ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి కృషి చేయవలసిందిగా కోరారు.

### ఇంగలదహాల్ హైస్కూల్‌ను కాంప్లెక్స్‌గా

## కొనసాగించండి

**హొళగుంద అక్టోబర్ 28 సూర్య న్యూస్:** మండలంలోని ఇంగలదహాల్ హై స్కూల్ దాదాపు 1961 సంవత్సరం నుండి ఉంటూ ఎంతో మందికి మంచి భవిష్యత్ ను ఇచ్చిన ఎంతో చరిత్ర కలిగిన పాఠశాల అని కాంప్లెక్స్ లు వచ్చినప్పటి నుండి కూడా ఇప్పటి వరకు అన్ని మౌలిక వసతులు కలిగి ఉందని,6.50 ఎకరాల సొంత స్థలం, గ్రౌండ్, బాయ్స్ హాస్టల్, 20 మంది బోధన సిబ్బంది,స్కూల్ కాంప్లెక్స్ కు




సంబంధించి 9 స్కూల్ లతో పక్కన గ్రామాలలో మంచి పేరుతో ఉన్న ఇంత చరిత్ర కలిగిన స్కూల్ కాంప్లెక్స్ ను తీసివేయాలనే ఆలోచన మంచిది కాదని, ఇంగలదహాల్ స్కూల్ కాంప్లెక్స్ ను తీసివేస్తే ఆ స్కూల్ కు సంబంధించిన గ్రామాల ప్రజలు అందరూ ఊరుకునేదే లేదని యం.డి హళ్లి సర్పంచ్ జి.సుధాకర్ తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనకకు తీసుకుని ఇంగల దహాళ్ జిల్లా పరిషత్ హై స్కూలును కాంప్లెక్స్ స్కూల్ గా కొనసాగించాలని కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

### విద్యతోపాటు వృత్తి విద్యలో కూడా

## విధ్యార్థులు రాణించాలి

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 28 సూర్య న్యూస్:** విద్యార్థులు విద్యతోపాటు వృత్తి విద్యలో కూడా రాణించాలని హాలహర్వి మండలం కేజీబివి ప్రిన్సిపాల్ పద్మావతి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని హాలహర్వి కేజీబీవీ



పాఠశాలలో 9వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వృత్తి విద్యలో భాగంగా వృత్తి విద్యా కోర్సు అప్పరేల్ ట్రేడ్ స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి సోమవారం ఆలూరులోని టెక్స్ టైల్స్ పెద్ద పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు, ఇతర అంశాలపై ఒకేషనల్ ట్రైనర్ జి.సునీత ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థులకు పరిశ్రమను సందర్శించి ఎంబ్రాయిడింగ్ వర్క్, జిగ్ జాగ్, హ్యాండ్లూమ్ యూనిట్ ను వారు పరిశీలించారు. వృత్తి విద్య యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకని ఉచితంగా తీసుకెళ్లవచ్చు


### ప్రజల కోసం నెల్లూరుసిటీలో మరో నాలుగు రీచ్‌లు ఓపెన్ చేస్తాం...రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలతో మానటరింగ్

### రీచ్‌ల్లో మిషన్లు పెడితే సీజ్ చేస్తాం...రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

### నెల్లూరులోని పలు ఇసుక రీచ్ లను అధికారులతో కలిసి తనిఖీ చేసిన మంత్రి ...ట్రాక్టర్ పైకి ఎక్కి వారధిని పరిశీలించిన మంత్రి





**నెల్లూరు అక్టోబర్ 29 సూర్య న్యూస్** రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని తీసుకువచ్చారని...ప్రజలందరూ ఇసుకని ఉచితంగా తీసుకెళ్లవచ్చని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు సిటీ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ..బోడి గాడి తోట ..గాంధీ గిరిజన కాలనీ.. ధీనదయాళ్ నగర్, పొర్లుకట్ట, పొట్టేపాళెం పలు ప్రాంతాల ఇసుక రీచులను ఆయన అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇసుక రీచ్‌ల పరిస్థితిని అధికారుల్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకి ఇసుకను అందించాలని మంత్రి అధికారుల్ని ఆదేశించారు. అనంతరం మంత్రి నారాయణే స్వయంగా ట్రాక్టర్ లో ఎక్కి పెన్నానదిలోకి వెళ్లి...ఇసుక రీచ్‌ల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఫస్ట్ రియల్ ఎస్టేట్, కన్స్ట్రక్షన్స్ డెవలప్ కావాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమన్నారు. అందుకనే ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చారన్నారు. ట్రాక్స్ లు తీసేసి ఎవరైనా ఎడ్ల బండ్లపై ఇసుకను ఉచితంగా తీసుకెళ్లవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. నెల్లూరు సిటీ పరిధిలో మైన్స్, రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు సుమారు నాలుగు ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల ట్రాక్టర్ ఇసుక రూ. 4వేల నుంచి 5వేలు ఉంటే...ఒక్క సారిగా రూ. 2వేల నుంచి 1500లోపే పడిపోయిందన్నారు. దగ్గరగా ఉంటే రూ. 1500లు, దూరంగా ఉంటే రూ. 2వేల లోపు ఖర్చవుతుందన్నారు. దీంతో ప్రజలు ఇసుకని ఎంతో ఫ్రీగా, స్వేచ్ఛగా తీసుకెళుతున్నారన్నారు. మరో 4 రీచ్‌లను ఓపెన్ చేయాలని ఇప్పటికే కలెక్టర్, కమిషనర్‌లకు తెలియజేయడం జరిగిందన్నారు. మొత్తం మీద ఇసుక రేటు రూ. 1200లకు రావాలన్న ఆలోచనతోనే ప్రజలకి దగ్గర ఏరియాలో రీచ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నెల్లూరు సిటీలో ఎక్కువ రీచ్‌ల ఓపెన్ చేయడం వల్ల...రద్దీ తగ్గుతుందన్నారు. ముఖ్యంగా రీచ్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి మానటరింగ్ కలెక్టర్, ఎస్పీ, కార్పొరేషన్ కార్యాలయాలకు ఇవ్వాలని ఇప్పటికే అధికారుల్ని ఆదేశించడం జరిగిందన్నారు. రీచ్‌లలో మిషన్లు పెట్ట కూడదని. పొరపాటున పెడితే వాటిని పోలీసులు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కమిషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌తో పాటు నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### కిడ్నీలు, మరియు లివర్ పేషెంట్ కి
# మానవతా ద్వారా ఆర్ధిక సహాయం

**తాళ్ళపూడి అక్టోబర్ 28 సూర్య న్యూస్ :** కిడ్నీలు, లివర్ పాడయ్యి కొంతకాలంగా మంచానికే పరిమితమయ్యి వైద్య, మెడిసిన్ ఖర్చులకు, కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామ వాసి ఖండవల్లి కొండబాబుకు మానవత సేవా సంస్థ తరపున 6 వేల రూపాయలు, వీరమల్లు సూర్యనారాయణ వెయ్యి రూపాయలు, సునావతు శ్రీనివాస్ వెయ్యి రూపాయలు, వాసిబోయిన చంద్రయ్య 500, చెరుకు ఆంజనేయులు 500 కలిపి మొత్తంగా 9 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనదని సంస్థ అధ్యక్షుడు అంకెం సురేష్ కుమార్ తెలిపారు. ఈయన భార్య పొలం పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నారు ఇద్దరు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు కుటుంబ ఖర్చులకు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కష్టాలు, బాధల్లో ఉన్నవారికి సాయం అందించడమే మానవత ధ్యేయమని, విద్య, వైద్య ఖర్చులకు సంస్థ అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని తెలిపారు. మానవతావాదులు మరింతమంది ముందుకు వచ్చి ఈ వ్యక్తికి సహాయం చేయుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు సంస్థ తరపున ఉచితంగా అందించే ఫ్రీజర్ బాక్సులు, శాంతి రథాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు సంస్థ జిల్లా కన్వీనర్ వాసిబోయిన చంద్రయ్య మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటి బొట్టునైనా తుడవడమే మానవత ధ్యేయమని, 600 ఇచ్చి సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో అంకెం సురేష్, సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతరావు, వాసిబోయిన చంద్రయ్య, జోడాల వెంకటేశ్వరరావు, సాయన సుబ్బారావు, పెమ్మాడి దుర్గాప్రసాద్, కొప్పాక వెంకటేశ్వరరావు, వల్లభని వీర్రాజు, తుంపూడి నాగభూషణగుప్తా, చెరుకు ఆంజనేయులు, దుగ్గిరాల సూర్యనారాయణ, తలారి రామమోహన్, అడదాడి వెంకటేశ్, గోళ్ల, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



### సోలంకి రాజ్ జైన్ ఆధ్వర్యంలో 37వ డివిజన్లో
# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**విజయవాడ అక్టోబర్ 28 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని ఆధ్వర్యంలో విజయ వాడ పశ్చిమ నియోజక వర్గం లోని 37వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు సోలంకి రాజ్ జైన్ చేతులమీదుగా జైన్. టెంపుల్ దగ్గరసభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా 37 వ డివిజన్ పిల్లా సుదర్శన్ రావు సోలంకి రాజ్ జైన్ చేతుల మీదుగా యూనిట్ ఇంచార్జ్ అడ్డూరి లక్ష్మి నమోదు చేయగా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గంటా రాజు అమర మురళి అల్లాడ మురళి మెండి జ్యోతి, అడ్డూరి లక్ష్మణ, బోసు శ్రీరామ్, వెంకట సుబ్బారావు, ముప్పల జయరాం, శ్రీకాకుళం వెంకట, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



### పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్తలు
# వైస్సార్సీపీ అభిమానులు సిద్ధం కావాలి


**కార్యకర్తలకు,వైకాపా అభిమానులకు ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి పిలుపు**

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 28 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క వైఎస్సార్సీపీ కార్యకర్తలు,నాయకులు ఇకనుండి ప్రభుత్వ విధ్వంస రాజకీయానికి ఎదురు నిలబడి ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి ఏ విధంగా అయితే మంచి చేశారో ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు మంచిని పక్కనపెట్టి అన్యాయం చేస్తున్నారన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం ఆలూరు, ఆస్పరి మండలాలలో కార్యకర్తలు వైకాపా ముఖ్య నాయకులు అభిమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఇప్పటిదాకా ఎలాంటి అభివృద్ధి పనులను ప్రారంభించలేదని అలాగే అభివృద్ధిని చేయకపోగా ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ కూడా ఎంతవరకు ప్రారంభించలేదని ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసపాలనకి చరమ గీతం పాడాలని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి మనమందరం కలిసికట్టుగా ఉండి పార్టీని బలంగా సంసిద్ధం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి నుండి మండల స్థాయి తాలూకా స్థాయి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి గా కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,అదేవిధంగా ప్రతి మండలంలోని గ్రామ మండల నియోజకవర్గ కమిటీలు వేయడం ద్వారా నాయకులలో ఉత్సాహం రెట్టింపు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు, ఆస్పరి మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




### ఎం టీ యూ 12-62 వరి విత్తనాలు
# మండల అధికారి ఏవో వివరణ

**సుజాతనగర్ అక్టోబర్ 28 సూర్య న్యూస్** మండలంలోని వరి పంట %మీఖ%-12-62 రకం శ్రీ అంబిక ఫెర్టిలైజర్స్ మరియు శ్రీ సాయి పరమేశ్వరి ట్రెడర్స్ నందు సుమారు 450 బస్తాలు అమ్మడం జరిగింది. ఈ రకం 100 రోజులకే కంకి రావడం జరిగింది. దీనిపై మండల వ్యవసాయ అధికారి నర్మద నివేదిక పంపగా శాస్త్రవేత్తలు రైతు పోలలా ను పరిశీలించి నివేదిక ఇచ్చారు. MTU-12-62 రకం యొక్క పోలికలు ఈ రకం కి లేవు అని చెప్పారు రైతులకు దిగుబడి తగ్గే అవకాశం ఉంది అని రిపోర్టులో ఇచ్చారు. దీనిపై జిల్లా వ్యవసాయ అధికారి షాపు యజమానులకు వారి విత్తనాల లైసెన్స్ లను సస్పెండ్ చేస్తూ నివేదిక ఇవ్వడం జరిగింది. రెండు షాపులను లైసెన్సులు స్పండే చేయడం జరిగింది. అలాగే కంపెని మరియు డిస్ట్రిబ్యూటర్ మీద చర్యలు తీసుకోవడానికి మండల వ్యవసాయ అధికారి వారికి సిఫార్సు చేయడం జరిగింది.



### మాజీ ముఖ్యమంత్రి జగన్ పై ప్రభుత్వం చేస్తున్న కక్ష సాధింపు చర్యలను...
# సోషల్ మీడియా వేదికగా ప్రజలకు తెలియజేయాలి : మాజీ మంత్రి వెల్లంపల్లి

**విజయవాడ అక్టోబర్ 28 సూర్య న్యూస్ :** గుణదలలోని ఎన్టీఆర్ జిల్లా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సోమవారం నాడు విజయవాడ పశ్చిమ మరియు తూర్పు నియోజకవర్గాల సోషల్ మీడియా సభ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా మాజీ మంత్రి విజయవాడ పశ్చిమ వైసీపీ ఇంచార్జ్, పి ఏ సి మెంబర్ వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ రాష్ట్ర సోషల్ మీడియా ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు దొడ్డ అంజి రెడ్డి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఎన్టీఆర్ జిల్లా వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షులు పడిగపాటి చైతన్య రెడ్డి తదితరులు పాల్గొని వైసీపీ సోషల్ మీడియా సభ్యులకు దిశ నిర్దేశం చేశారు అనంతరం నూతనంగా సోషల్ మీడియా ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన దొడ్డా అంజి రెడ్డి ని సన్మానించారు. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ2019 జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కీలక పాత్ర పోషించింది,కూటమి ప్రభుత్వం నాయకులు చేస్తున్న తప్పులను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలి, దానికి సోషల్ మీడియా సభ్యులు కృషి చేయాలి అలాగే జగన్ మోహన్ రెడ్డి మీద తప్పుడు నిందలు వేస్తూ కూటమి ప్రభుత్వం నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు చంద్రబాబు తన అనుకూల మీడియా ద్వారా జగన్ మోహన్ రెడ్డి గారి పై దుష్ప్రచారాలు చేయిస్తున్నాడు, సోషల్ మీడియా ఒక ఆయుధం లా వాడి ప్రజలకు వాస్తవాలు తెలిజేయాల్సిన భాధ్యత ప్రతి ఒక్క వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సైనికుడి పై ఉంది సోషల్ మీడియా కమిటీలను మరింత పటిష్టం చేస్తాం చంద్రబాబు నాయుడు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత, అవకాశం ఒక సోషల్ మీడియా కె ఉంది. ప్రజల గొంతుకై వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నడవాలి పెరిగిన కూరగాయల ధరలు మరియు నిత్యావసర సరుకుల ధరల గురించి నేరుగా ప్రజల వద్ద నుంచే వారి అభిప్రాయాలను సేకరించి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలి షర్మిల ని సంతృప్తి పరచడం ఎవరివల్ల కాదు గతంలో రాజశేఖర్ రెడ్డి ఉన్నపుడే షర్మిల కి ఆస్తులను పంచారు జగన్ మోహన్ రెడ్డి ఆస్తులలో కూడా సి బి ఐ కేసులు వీడిన తరువాత ఇస్తానని రాసారు. జగన్ పై షర్మిల కక్ష కట్టి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ చంద్రబాబుతో కుమ్మక్కై, చంద్రబాబు అజెండా ను అమలు చేస్తు, చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ లను చదువుతూ జగన్ మోహన్ రెడ్డి పై షర్మిల దుష్ప్రచారాలు చేస్తున్నారు. చంద్రబాబు ట్రాప్ లో షర్మిలా చిక్కుకున్నారు, కేవలం చంద్రబాబు నాయుడు మరల ముఖ్యమంత్రి అవ్వడం కోసం షర్మిలా పని చేస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డి బెయిల్ రద్దు చేపించి, అరెస్ట్ చూపించేందుకు చంద్రబాబు తో కలిసి షర్మిల కుట్ర చేస్తున్నారు వీటన్నిటిని సోషల్ మీడియా వేదికగా ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా సభ్యుల పై ఉంది ప్రజల యొక్క కష్టాలను ప్రభుత్వం దృష్టికి వచ్చే విధంగా సోషల్ మీడియా సైనికులు పని చేయాలి. సోషల్ మీడియా సైనికులందరికి ఎల్లపుడు తోడుగా అండగా ఉంటాం తెలియజేశారు.




### ప్రజా సమస్యల పట్ల అధికారులు
# అప్రమత్తంగా ఉండాలి

**ప్రజా దర్బార్ లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే**

**ఆత్రేయపురం అక్టోబర్28 సూర్య న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా ఉండాలని అధికారులను ఉద్దేశించి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యానందరావు ప్రజా దర్బార్ ను నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలను సత్యానందరావు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలలో కొన్ని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలతో ఆధారపడి ఉన్నాయని వాటికి కూడా త్వరలోనే పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అధికారులు,ఉద్యోగులు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సత్యానందరావు సూచించారు. ఈ కార్యక్రమంలో మెర్ల గోపాలస్వామి,వంటిపల్లి పాపారావు,వంటిపల్లి సతీష్,సలాది నాగేశ్వరావు, ఈదాల నల్లబాబు,సూరపరెడ్డి సత్య, అయినవిల్లి సత్తిబాబు, దండగి రామారావు,నాగిరెడ్డి వెంకటరావు,గుత్తుల సూర్యచంద్రరావు మరియు కూటమి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.





# పాత కర్ర..కొత్త దందా..!

### ఏజెన్సీలో సా మిల్లుల వ్యాపారుల నయా పంథా..!... విచ్చలవిడిగా ఫర్నిచర్ తయారీ..!
### పర్మిట్లు లేవు.! రశీదులు లేవు.! రోడ్డు పక్కనే ఓపెన్ సేల్...!... అటవీశాఖ నిబంధనలు బేఖాతర్..?
### లక్షల్లో వ్యాపారం.! పన్నులకు శఠగోపం..!... జీరో వ్యాపారంపై కన్నెత్తి చూడని ఫారెస్ట్ అధికారులు..?

**మణుగూరు అక్టోబర్ 28 సూర్య న్యూస్:** మండలంలో సా మిల్లుల వ్యాపారులు పాత కలప కొత్త పంథాతో రెచ్చిపోతున్నారు. విచ్చలవిడిగా ఫర్నీచర్ తయారు చేసి అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంత వాసులు గృహ వినియోగాల కోసం కలప సామాగ్రిని విక్రయించాలంటే సామాన్యులకు ఎనలేని భారం పడుతుంది. అందంగా తీర్చిదిద్దిన గుమ్మాలు, కిటికీలు అక్కడక్కడ రోడ్డు పక్కన కొలువుదీరి తళుక్కుమంటుంటాయి. వారు అమ్మే గుమ్మాలు, కిటికీలు ఆకర్షణీయంగా కనిపిస్తుంటాయి. 'పక్కా టేకు.! తక్కువ రేటు.! అని అమ్మకందారులు ఊదరగొడుతూ ఆకర్షిస్తుంటారు. వాళ్ల మాటలు నమ్మి కొనేవారు కొందరైతే, అనుమానంతో పూర్తిగా పరిశీలించి నిజం తెలుసుకొని వెనుదిరిగిపోయే వారు మరికొందరు. పుచ్చిన కర్రకు కెమికల్ దట్టించి, పైపై మెరుగులతో కొత్తదిగా తీర్చిదిద్ది, గుమ్మాలు, కిటికీలు, వివిధ రకాల ఫర్నిచర్ తయారుచేసి మాయమాటలతో విక్రయించే ఈ దందా... మణుగూరు కేంద్రంగా గత కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో జోరుగా సాగుతోంది. అటవీశాఖ నిబంధనలను తుంగలో తొక్కుతూ జీరో రూపంలో నిత్యం లక్షల్లో ఈ వ్యాపారం జరుగుతోంది.

**అసలేమిటీ వ్యాపారం.!** ఇక్కడ సాగే వ్యాపారంలో పాత గుమ్మాలులు, కిటికీలు, ఇతర ఫర్నిచర్ సెట్లను తక్కువ ధరకే కొనుగోలు చేసిన వ్యాపారస్తులు పాత గుమ్మాలు, దూలాలను వాటి పై పొరలను తొలగించి, స్యాండ్ పేపరింగ్ చేసి కొత్త రూపంలోకి మార్చి అమ్మడం కనిపిస్తోంది. వారి వ్యాపారంలో అనేక జిమ్మిక్కులు కనిపిస్తుంటాయి. పట్టణంలో నాలు వైపులా వెలిసిన ఫర్నిచర్ షాపుల్లో... వాడిన కర్రతో తయారు చేసిన కొత్త గుమ్మాలు, కిటికీలు, డబుల్ కాట్, సింగిల్ కాట్ మంచాలు, సోఫా సెట్స్ ఇంకా ఇతరత్రా వస్తువులు విచ్చలవిడిగా కనిపిస్తుంటాయి. వీరు కొనే పాత కర్రకు అటవీశాఖ పర్మిట్లు ఉండవు.. రిజిస్టర్ల నిర్వహణ ఉండదు. ఎలాంటి లెక్క పత్రాలు ఉండవు. తమ షాపులకు సమీపంలో కారా?నాలు ఏర్పాటు చేసుకొని ఇతర రాష్ట్రాల నుంచి రప్పించిన కార్మికులతో దర్జాగా కలప ఫర్నిచర్లు తయారు చేస్తున్నారు. వీటి తయారీలో పెద్ద ఎత్తున దగా చోటు చేసుకుంటున్నట్టు తెలుస్తోంది.

**టోకుగా కొనుగోలు:-** వివిధ ప్రాంతాల్లో యజమానులు తమ పాత భవనాలు కూల్చివేసినప్పుడు అందులోని కలప వస్తువులను వీరు టోకున కొనుగోలు చేస్తారు. వాటిని తమ కారా?నాలకు తరలించి విడిభాగాలుగా విడగొట్టి, వాటిపై పొరను యంత్రాల ద్వారా తొలగిస్తారు. కర్రలపై ఉండే డ్యామేజీలను మక్కు, చెక్కపొట్టుతో తయారు చేసిన మిశ్రమంతో కనబడకుండా మూసి వేస్తారు. కర్ర ముక్కలను అతికించి లావు సైజు కర్రలుగా మారుస్తారు. చివరకు స్యాండ్‌పేపర్ మిషన్‌తో నునుపు చేసి అచ్చం కొత్త కర్రగా భ్రమింపచేస్తారు. పక్కా టేకు అని, చావబారిన కర్ర అని నమ్మిస్తారు. రేటు తక్కువ అని గాలాలు వేస్తారు. ఇవన్నీ తెలియని అమాయకులు తక్కువ రేటుకు వస్తున్నాయని ఈ దర్వాజాలు, కిటికీలను కొని ఆ తర్వాత లబోదిబో మంటున్నారు. గోడల మధ్య అమర్చిన తర్వాత వాటర్ క్యూరింగ్ సమయంలో వాటి అసలు రూపం బయటపడుతోందని వారు అంటున్నారు. అతుకులు, రంధ్రాలు, మేకులతో తయారైన దర్వాజాలు కొన్ని రోజులకే విరిగిపోతున్నాయని దీంతో రెట్టింపు నష్టం జరుగుతోందని వాపోతున్నారు. కారా?నాల్లో వీటి తయారీ ప్రక్రియ చూసినప్పుడు విస్మయం కలుగుతోంది. దర్వాజాలు, కిటికీల తయారీలో మక్కు, చెక్కపొట్టుతో తయారు చేసిన మిశ్రమాన్ని విచ్చలవిడిగా వాడటం, ఏ మాత్రం అనుమానం రాకుండా కర్రలను అతికిస్తున్న వైనం కనిపించింది. ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు వీటి తయారీలో తీరిక లేకుండా ఉంటున్నారు. వీరు తయారుచేసే కలప వస్తువుల డిజైన్లను చూస్తే విస్తుపోవాల్సిందే. పెద్ద పెద్ద కలప వస్తువులను కూడా వీరు అలవోకగా తయారుచేస్తారు.


**సర్కారుకు శఠగోపం:-** ఈ షాపుల్లో ప్రతీ రోజు లక్షల్లో వ్యాపారం జరుగుతున్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా ఇండిపెండెంట్ ఇళ్లు కట్టి అమ్మే బిల్డర్లు, మధ్య తరగతి ప్రజలు ఇక్కడ కలప వస్తువులు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నట్టు సమాచారం. అలాగే వడ్రంగి, తాపీ మేస్త్రీలు కూడా ఈ వ్యాపారులతో కమీషన్ లింకులు పెట్టుకొని నిర్మాణదారులచే వీటిని కొనుగోలు చేయిస్తున్నారు. ఈ అమ్మకాల్లో వ్యాపారులు రశీదు అనే మాటనే పట్టించుకోరు. మొత్తం జీరో రూపంలో వ్యాపారం సాగుతోంది. ఎవరైనా అడిగితే తెల్లకాగితం మీద అంకెలు వేసి ఇస్తున్నారు.

**అటవీశాఖ నిబంధనలు బేఖాతర్:-** పాత కర్రతో చేసే ఈ వ్యాపారంలో అటవీశాఖ నిబంధనలు దర్జాగా బేఖాతర్ అవుతున్నాయి. వాస్తవానికి కర్ర పాతది అయినా, కొత్తది అయినా అటవీశాఖ అనుమ తులు అవసరం. ఏ కర్రనైనా టింబర్ డిపోల నుంచి కొనుగోలుచేయాలి. టింబర్ డిపోల వారు తమ వ్యాపారం మీద ప్రభుత్వానికి పన్నులు కడుతుంటారు. ఒకవేళ ఎవరైనా వ్యక్తులు తమ పాత కర్రను అమ్మాలన్నా, ఇతర ప్రాంతాలకు తరలించాలన్నా అటవీశాఖ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి. కానీ మణుగూరు పట్టణంలో జరిగే ఈ వ్యాపారానికి ఎలాంటి పర్మిట్లు లేవు. అదీ గాక అటవీశాఖ అధికారుల కనుసన్నల్లోనే ఈ వ్యాపారం యధేచ్ఛగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సామాన్యులు పాత కర్రను తీసుకువెళ్లుతుంటే సవాలక్ష ప్రశ్నలు వేసి కేసులు పెట్టే అటవీశాఖ అధికారులు.. ఇక్కడ పాత కర్రతో జోరుగా వ్యాపారం చేస్తున్నా పట్టించుకోవడం లేదు. కారా?నాల్లో పెద్ద ఎత్తున పాత కర్రను డంప్ చేసుకుంటున్నా స్పందన లేదు. కొన్ని షాపుల్లో పాత మాటున కొత్తవి విక్రయిస్తున్నా కన్నెత్తి చూడటం లేదు. విచిత్రమేమిటంటే ఈ కారా?నాలు, షాపులు ఎక్కడో రహస్యంగా ఉండవు. అవి ప్రధాన రహదారికి ఇరువైపులా కొలువుదీరి ఉంటాయి. అయినా పట్టించు కోవడం లేదంటే 'మతలబు' ఏంటో అర్థం చేసుకోవాలి.

**సేల్స్ ట్యాక్స్ అధికారులు ఎక్కడ..?** పట్టణం నడిబొడ్డున కలప వస్తువుల అక్రమ వ్యాపారం విచ్చలవిడిగా జరుగుతున్నా సేల్స్ ట్యాక్స్ అధికారులకు మాత్రం కానరావడం లేదు. వ్యాపారులు ఇస్తున్న మామూళ్ళతో కళ్లు మూసుకున్న సేల్స్ అధికారులు ఈ దందాపై దృష్టి సారించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్రయ విక్రయాలు జరిపే ప్రతీ దుకాణం నుంచి పన్నులు వసూలు చేయాల్సిన వారు... కలపపై ఏమి వస్తుంది.?' అనే ధోరణిలో ఉంటున్నట్లు తెలుస్తుంది. రూ. కోట్లలో వ్యాపారం జరుగుతున్నా... పన్నుల రూపంలో ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన సొత్తును వారి జేబుల్లో నింపుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**మామూళ్ల మత్తులో పారెస్ట్ అధికారులు:-** వ్యాపారులు నాలుగు వైపులా రోడ్లను అక్రమించి కలప వస్తువులను గేట్లు పెట్టి విక్రయిస్తున్నా పారెస్ట్ అధికారులకు కనబడటం లేదు. నిరంతరం రోడ్లను ఆక్రమించి ఉన్న కలప వస్తువులు అధికారులకు కనిపించకుండా ఉండటంలోని మతలబు ఇట్టే అర్థమవుతోంది. ఇక్కడి దుకాణాల యజమానులు కాంట్రిబ్యూటెడ్ పద్ధతిలో ఇస్తున్న నెలవారీ మామూళ్ల మత్తులో ఆ అటవీ శాఖ అధికారులు తూగుతున్నట్లు వ్యాపార స్తులే చెబుతున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు నిద్ర అవస్థ నుంచి మేలుకొని పట్టణంలో జరుగుతున్న కలప అక్రమ దందాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సూర్య

మంగళవారం 29 అక్టోబర్, 2024

## అర్జీల పరిష్కారంలో గడువు దాటితే
# చర్యలు తప్పవు

**ఎప్పటికప్పుడు లాగిన్ చెక్ చేసుకుంటూ అర్జీలను పరిశీలించాలి**

**అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబరు 28 సూర్య న్యూస్** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీల పరిష్కారంలో గడువు దాటితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





అధికారులను హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆదోని లో నీటి సరఫరాకు సంబంధించి వచ్చిన అర్జీ పరిష్కారంలో గడువు దాటడంపై కలెక్టర్ ఆదోని మున్సిపల్ కమీషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో గడువు దాటకూడదని ఎన్నో సార్లు సమావేశాల్లో, వీడియో కాన్ఫరెన్స్ లో చెప్పినప్పటికీ మళ్లీ గడువు దాటిన తర్వాత అర్జీ పరిష్కరించడం ఏంటి అని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన సంబంధిత సెక్రటేరియట్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో గడువు దాటితే సహించేది లేదని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. లాగిన్ లో అర్జీలను ఓపెన్ చేసి చూడని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.ఏడు రోజులైనా ఓపెన్ చూసి చూడరా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు.వెల్దుర్తి, కృష్ణగిరి మండల వ్యవసాయ అధికారులు, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ వద్ద ఏడు రోజులైనా అర్జీ చూడలేదని, వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి, డిఆర్వో లను ఆదేశించారు.అలాగే ఆదోని ఎంపిడిఓ వద్ద దరఖాస్తులు వచ్చి ఐదు రోజులు అయినా ఓపెన్ చేయలేదని ఎంపిడిఓకు నోటీసులు ఇవ్వాలని జిల్లా పరిషత్ సీఈఓను కలెక్టర్ ఆదేశించారు. అలాగే మిగిలిన అధికారులు కూడా ఎప్పటికప్పుడు లాగిన్ చెక్ చేసుకుంటూ అర్జీలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.ఆర్డీఓ పత్తికొండ,ఆర్డీఓ కర్నూలు, డిపిఓ, సబ్ కలెక్టర్ ఆదోని ,వ్యవసాయ శాఖ, పంచాయతీ రాజ్ ఈ ఈ, పత్తికొండ సర్వేయర్, డిఐజి కర్నూలు, ఆర్జేడీ కర్నూలు, ఎమ్మిగనూరు ఎస్డిపిఓ ల వద్ద 33 అర్జీలు రీఓపెన్ అయ్యాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.అలాగే సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి ఇంకా 28 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటికి ప్రాధాన్యతనిచ్చి, నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అక్టోబరు 28వ తేది నుండి నవంబరు 3వ తేది వరకు జరిగే
# విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నిర్వహణ

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**







**కర్నూలు అక్టోబరు 28 సూర్య న్యూస్** అక్టోబరు 28వ తేది నుండి నవంబరు 3వ తేది వరకు జరిగే విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నిర్వహణ లో భాగంగా సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం వంటి అంశాలపై అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఈ నెల 28వ తేది నుంచి నవంబరు 3వ తేది వరకు "Culture of Integrity for Nation%µ%s Prosperity" అనే థీమ్ తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు..ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్ లో అవినీతి నిర్మూలన క్విజ్, మాస్ అప్పీల్ కలిగి ఉండే వాక్థాన్‌లు, మారథాన్‌లు, వీధి నాటకాలు, గ్రామ సభలు మొదలైన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. అదే విధంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, బల్క్ SMS/ ఇ–మెయిల్‌లు, వాట్సాప్ ల ద్వారా వీటి గురించి విస్తృతంగా వివిధ సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
# జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ అక్టోబర్ 28 సూర్య న్యూస్:** బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్



కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బయ్యారం మండల నాయకులు పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కంబాల ముసలయ్య, సనప సోమేష్,బత్తిని రామ్మూర్తి గౌడ్, పోలెబోయిన వెంకటేశ్వర్లు,సీతారాం రెడ్డి,బానోతు రాము నాయక్,వీరలక్ష్మి,తగిర నిర్మల రెడ్డి, భూక్య రవి నాయక్,తొట్టి అశోక్,రసమల నాగేశ్వరరావు,తగిరా సత్తిరెడ్డి సుమన్,రాధాకృష్ణ,పూసం రమేష్, సుధాకర్,నాయక్ రవీందర్ నాయక్,కేతమల్లు లింగయ్య,ఏనుగుల రాకేష్,వెలుపల శ్రీను,కోడి శ్రీను రామనాథం,బోడ రమేష్ నాయక్,గుంజ వీరస్వామి,నాగరాజు నాయక్,బోడ కిషన్ నాయక్,సురేష్ నాయక్, పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకుల నిర్లక్ష్యం వల్లే రాష్ట్రంలో...
# నేడు రైతులు కన్నీరు కారుస్తున్నారు

**రాష్ట్ర బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రి సవితమ్మ**

**సోమందేపల్లి అక్టోబర్ 28 సూర్య న్యూస్** గత పాలకుల తప్పిదాల వల్లే నేడు రైతులకి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. మంత్రి సవిత,శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లి లోని చెరువు కింద ఉన్న హంద్రీ–నీవా కాలువను,రైతులు వేసిన పంట పొలాలను పరిశీలించారు మంత్రి సవిత,హంద్రీ–నీవా కాలువ త్రవ్వేటపుడే తమ ఆవేదనను నాయకుల దృష్టికి తీసుకెళ్ళామని,కాలువ త్రవ్వే అధికారులకు వినతి పత్రం అందించామని,పది సంవత్సరాలు గడుస్తున్న తమ కష్టాలు తీరలేదని,తమ పంట పొలాలకు నీరు లేక నష్టపోతున్నామని మంత్రి సవితతో మొర పెట్టుకున్నారు రైతులు,ఈ సందర్భంగ మంత్రి హంద్రీనీవా కాలువ ఈఈ శ్రీనివాసులు తో మాట్లాడుతు రైతులు కష్టాలు పడకూడదని, వెంటనే రైతు పంట పొలాలకు వెంటనే నీరు అందేలా చూడాలన్నారు, అనంతరం విలేఖరులతో మాట్లాడుతు గత పాలకులు చేసిన తప్పులు వల్లే ఏపీ రాష్ట్ర ప్రజలు,రైతులు కష్టాలు పడుతున్నారని,మా నాయకుడు,సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరు బాగుండాలనే లక్ష్యంతో కష్టపడుతు న్నారని,



సోమందేల్లి చెరువు కింద ఉన్న దాదాపు 500 ఎకరాల పంట పొలాలకు నీరు వచ్చేలా కృషీ చేస్తామని,రైతు ఆనందంగా ఉంటే దేశం,రాష్ట్రం సుభిక్షంగ ఉంటుదన్నారు, రైతుల పొలాలను చూపిస్తు,విరి సమస్యను మంత్రి సవితకు దగ్గరుండి క్షుణ్ణంగ వివరించారు హిందూపూరం పార్లమెంటు తేదేపా కార్యదర్శీ నీరుగంటి చంద్రశేఖర్,ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి వెంకటరాముడు, కన్వీనర్ సిద్దలింగప్ప, మాజీ



మండల కన్వీనర్ డివీ ఆంజనేయులు, పట్టణ అద్యక్షులు వడ్డ సూరీ,చాకార్లపల్లి శ్రీరాములు,సంజీవరెడ్డి,హరికృష్ణ,గంగమ్మ గుడి పూజారీ, కోతుల మూర్తి,మాజి ఎంపిటిసి కిష్ట,పూజారీ మురళి, మద్దిలేటీ, చెన్నాపురం అంజి,తేదేపా నాయకురాలు అనుసూయ తదితరులు పాల్గోన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలపై హర్షంవ వ్యక్తం చేసిన
# రాష్ట్ర సాగునీటి సంఘాల సారధులు

**విజయవాడ అక్టోబర్ 28 సూర్య న్యూస్** రాష్ట్రంలోని 13 జిల్లాల్లో మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టుల్లో ఉన్న సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరపాలని ప్రస్తుత ఎన్.డి.ఏ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం పట్ల ఆ రంగంలో గతంలో ఉమ్మడి కృష్ణాజిల్లా



నుంచి పనిచేసిన రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ లు నిడమానూరు దిలీప్ కుమార్, గుండపనేని శ్రీనివాసరావు, బొర్రా అశోక్ కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. 2014–2019 లో సాగునీటి సంఘాలు విజయవంతమై 2018 లో ప్రకాశం బ్యారేజి దిగువన కృష్ణా తూర్పు డెల్టా ప్రధాన రెగ్యులేటర్ ప్రారంభం సందర్భంగా అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆవిష్కరించిన స్థూపందగ్గర ఈరోజు ఉదయం విజయసూచిక చూపిస్తూ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.నెం.44 ద్వారా ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించి ఈ నెల 21న నోటిఫికేషన్ జారీచేసిందని, ప్రస్తుతం రాష్ట్రంలో మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టుల్లో 71 లక్షల ఆయకట్టుకు సంబంధించి 49,000 ప్రాదేశిక నియోజకవర్గాలకు 6,149 సాగునీటి సంఘాలకు, 245 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, 53 ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు జరుగుతున్నాయని ఉమ్మడి కృష్ణాజిల్లాలో కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీలో 7.39 లక్షల ఎకరాల ఆయకట్టుకు 235 సాగునీటి వినియోగదారుల సంఘాలు, 32 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ఒక ప్రాజెక్టు కమిటీ ఉన్నాయని నాగార్జునసాగర్ ఎడమకాలువ పరిధిలో 3.62 లక్షల ఎకరాల ఆయకట్టుకు 106 సాగునీటి వినియోగదారుల సంఘాలు, 17 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయని తెలిపారు. 2014–2019 లో ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఈ సాగునీటి సంఘాల వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేసిన ఫలితంగా కృష్ణా డెల్టాలో తక్కువ నీటితో డెల్టా మొత్తం సాగులోకి వచ్చి, చివరి ప్రాంతానికి కూడా సాగునీరు అందిందని తెలిపారు. అట్లాగే నాగార్జునసాగర్ ఎడమకాలువ పరిధిలో తెలంగాణ ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేసి 3వ జోన్ కు కూడా సాగునీరు అందేలా కృషి చేయటం జరిగిందని తెలిపారు. గత వై.సి.పి ప్రభుత్వం 2019–2024 లో ఈ సాగునీటి సంఘాల వ్యవస్థను నిర్వీర్యం చేసి నీటి యాజమాన్యాన్ని గాలికి వదిలేయటం వలన డ్యామ్ లో నీళ్ళు వున్నా డెల్టాలో చివరి ప్రాంతానికి సాగునీరు అందక రైతులు అనేకరకాల ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ప్రస్తుత ఎన్.డి.ఏ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశంతో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడుగారి ఆధ్వర్యంలో సాగునీటి సంఘాల వ్యవస్థను పునరుద్ధరించి రాజకీయాలకు అతీతంగా రైతు ప్రతినిధులకు రైతు పొలం నుంచి డ్యామ్ వరకు నీటి యాజమాన్యంలో భాగస్వామ్యం చేయటం చాలా గొప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగురైతు ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్, ఉమ్మడి కృష్ణాజిల్లా నీటి సంఘాల ప్రతినిధులు వీరంకి వెంకటేశ్వరరావు, మంతెన రామాంజనేయులు, జాలిపర్తి ప్రసాద్, గుమ్మడి దేవేంద్రరాజ, జంగా చెంచురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే బాక్స్ బాయ్స్ ను అక్రమంగా
# తొలగించడం అన్యాయం

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 28 సూర్య న్యూస్:** గత 25 సంవత్సరాలు గా బాక్స్ బాయ్స్ గా పనిచేస్తున్న కార్మికులను తొలగించడం అన్యాయమని వెంటనే తొలగించిన్న వారికి రైల్వే లో పని కల్పించాలని రాజమండ్రి రైల్వే స్టేషన్ మేనేజర్ రంగ నాథన్ కు తూర్పుగోదావరి జిల్లా రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఫెడరేషన్ యూనియన్ కార్యదర్శి బి.వి.ఎన్ . పూర్ణిమ రాజు వినతి పత్రం అందజేశారు.ఆగస్టు 31 న తొలగించిన



బాక్స్ బాయ్స్ రెండు నెలలుగా వారి కుటుంబాలు రోడ్డున పడ్డారని వీరికి వెంటనే రైల్వే లో పని కల్పించాలని లేదా రైల్వే డిపార్ట్మెంట్ బాక్స్ బాయ్స్ కు నష్టపరిహారం ఇప్పించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా గా బాక్స్ బాయ్స్ ఉద్యమిస్తా రని తెలియజేశారు. దీనికి స్టేషన్ మాష్టర్ సానుకూలంగా స్పందించి పై అధికారులకు తెలియపరచి న్యాయం జరిగే విధంగా ప్రయత్నిస్తాను అన్నారు.ఈకార్యక్రమంలో రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు. అనుభందం) బాక్స్ బాయ్స్ యూనియన్ కార్యదర్శి యర్రబాలెం సత్తి బాబు,సత్యాల సుదర్శన రావు, ఉప్పాటి నాగేశ్వర రావు,సోమరాజు కే.సురేష్,సి.హెచ్ .కృష్ణ.తదితరులు పాల్గొన్నారు.

## మార్లమడికి ఎంపీపీ పాఠశాలకు
# నూతన భవనమును నిర్మించండి

**హొళగుంద అక్టోబర్ 28 సూర్య న్యూస్:** మండలంలోని మార్లమడికి గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాలకు నూతన భవనాన్ని కేటాయించాలని గ్రామస్తులు తాసిల్దార్ సతీష్ ను కోరారు. ఈ సందర్భంగా ఆయనకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాలలో సుమారు 140 మంది విద్యార్థుల వరకు ఒకటి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. అయితే ఇక్కడ ఉన్న పాఠశాల భవనము పూర్తిగా కూలిపోయే పరిస్థితిలో ఉందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా పాఠశాల పైకప్పు పెచ్చులూడుతో ఉందని ఎన్నోసార్లు విద్యార్థులపై కూడా పడిందని వారు తెలిపారు. అయితే ప్రస్తుతం పాఠశాల పూర్తిగా పడిపోయే స్థితిలో ఉందని ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, అంతేకాకుండా నాడు నేడు కింద గత ప్రభుత్వంలో భవనాలు మంజూరైన వాటిని నిర్మించలేక పోయారని





ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలకు నూతన భవన నిర్మాణాలను కేటాయించి, ఆర్డిటి భవనంలో నిర్వహిస్తున్న కొన్ని తరగతులకు బదులుగా కొత్త భవనంలోనే అన్ని తరగతులు జరిగేలా విద్యార్థులను ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొని పాఠశాల భవన నిర్మాణానికి పూనుకోవాలని వారు సూచించారు. ఉన్నతాధికారులు సైతం తమ పాఠశాలను పరిశీలించి ఇక్కడ పాఠశాల ఉన్న తీరును ఉన్నతాధికారులు గ్రహించి నూతన భవన నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని పనులను కూడా వెంటనే ప్రారంభించాలని వారు సూచించారు. దీనికి స్పందించిన తాసిల్దారు వెంటనే సదరు విద్యాశాఖ అధికారులు పాఠశాలను పర్యవేక్షించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భాస్కర్, రామాంజనేయ, ఎర్రి స్వామి, నల్లారెడ్డి,రంగ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం


**పలు స్వచ్ఛంద సంస్థలు పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు**

**యాడికి అక్టోబర్ 28 సూర్య న్యూస్:** మండలంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి వద్ద పోలీస్ ప్రాణాలను కాపాడవచ్చు అని మనం కేటాయించే ఐదు నిమిషాలు మరొకరికి ప్రాణదానం చేసే అవకాశం ఉందని జరిగింది.ఈ కార్యక్రమంలో సేవ బ్లడ్ సెంటర్ డాక్టర్ పి శివకుమార్ పి విజయ్ కుమార్ పి అశోక్ కుమార్









అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కి భారీ స్పందన వచ్చిందని యాడికి సీ.ఐ. ఎం.ఈరన్న తెలియజేశారు. ఈ రక్తదాన కార్యక్రమంలో 128 మంది రక్త దాతలు స్వచ్చందంగా రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, వైసీపీ మండల కన్వీనర్ బోంబాయి రమేష్ నాయుడు మరియు కార్యకర్తలు, ప్రజలు రక్తదానం చేసిన వారిలో ఉన్నారు. ఒక యూనిట్ రక్తంతో మూడు కావున 18 నుంచి 60 ఏళ్ల వయసు కలిగిన ఆరోగ్యవంతులైన యువతీ యువకులు కచ్చితంగా ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చని సీఐ ఈరన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాడికి లోని పలు స్వచ్చంద సంస్థలు కూడా పాలుపంచుకోవడం జరిగింది. మండలంలోని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు, వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు, లియో %dd% లయన్స్ క్లబ్ సభ్యులు, విశాలాక్షి ఖాధీ సంస్థ సభ్యులు, పాల్గొనడం టెక్నీషియన్ పి పవన్ సేవ బ్లడ్ సెంటర్ సిబ్బంది స్వప్న, సుమిత్ర ,రాంబాబు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు వేడుకాపుర ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు చందగాని ధ్రువనారాయణ, సెక్రటరీ ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి , బడిగింజల వేణు, చింతా నరసింహ,సాకరేశంకరప్ప గాంధీజీ స్కూల్ రామమోహన్,చంద్రశేఖర్, ఓబులాపురం సుధాకర్ పెద్దవడుగూరు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ పర్ల పాటి మహేంద్ర , పాల్గొనడం జరిగింది.

సూర్య



# ఎంపీడీఓ కార్యాలయంలో....

# ప్రజలు నుండి అర్జీలు స్వీకరణ

**త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తాం శాసనసభ్యులు బత్తుల బలరాం**

**ఉచిత ఇసుకను అందరికీ ఉదయం 6 గం నుండి సాయంత్రం 6 వరకు**

**తూర్పుగోదావరి /సీతానగరం అక్టోబర్ 28: సూర్య న్యూస్:** ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజల నుండి అర్జీలు స్వీకరణ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఉదయం 11.00 గంటల నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించడం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన జనసైనికులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లోని పరిస్థితులను దృష్టిలో పెట్టడంతో కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అలాగే కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఇసుక విధానంలో ఎటువంటి జాప్యాలు గానీ అవకతవకలు గానీ పట్టా భూముల్లో కాకుండా ఎమ్మార్వో చూపించిన రెవెన్యూ ల్యాండ్ నుంచి తవ్వకుండే అవకాశం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇవ్వాలని ఎమ్మార్వోకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ట్రాక్టర్ల ద్వారా ఇసుక తీసుకువెళ్ళేవారు అతి వేగంతో ట్రాక్టర్లను నడపవద్దని ఇసుక లోడ్ చేసిన తర్వాత పైన టార్పాలిన్ కవర్ తో కప్పివేయడం ద్వారా మీ వెనుక వచ్చే వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ఉంటుందని ఎవరైనా ప్రభుత్వ విధానాలను అతిక్రమించినట్టు నా దృష్టికి వస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరికొన్ని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







### సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ కార్పొరేషన్ చేయాలనుకునే

# ఆలోచన సరైంది కాదు

**సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని**




**సుజాతనగర్ అక్టోబర్ 28 సూర్య న్యూస్** కార్పొరేషన్ ప్రతిపాదన ఎవరిని సంప్రదించకుండా సుజాతనగర్ ఉమ్మడి గ్రామ పంచాయతీ కార్పొరేషన్ చేయాలనుకునే ఆలోచన సరైంది కాదు అని సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య అన్నారు. సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం చింతలపూడి సత్యం భవన్ లో కామ్రేడ్ బచ్చలకూర శ్రీనివాస్ అధ్యక్షతన ప్రెస్ మీట్ జరిగింది. ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీని కార్పొరేషన్ ప్రతిపాదన చేసిందని సుజాతనగర్ ఉమ్మడి పంచాయతీ వేలాది మంది వ్యవసాయ కూలీల ప్రాంతమని అర్బన్ ప్రాంతంగా ఇంకా అభివృద్ధి చెందలేదని ఇప్పటికే సుజాతనగర్ పెరిగిన రేట్లతో భూముల ధరలు చుక్కలు అంటుతున్నాయని కొద్ది మంది అభివృద్ధిగా ఈ ఒక్క కార్పొరేషను తీసుకొస్తున్నారని సుజాతనగర్ ఉమ్మడి మండలం మొత్తం కూడా సుజాతనగర్ ఉమ్మడి గ్రామ పంచాయతీ మొత్తం గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలు కలిగిన ప్రాంతంగా ఉందని పేపరు మీద లెక్కలకే పై మెరుగులకే మండల కేంద్రం కొంత మేరకే ఆస్థాయి ఉందని సుజాతనగర్ మండల కేంద్రం ఇంకా గ్రామీణ ప్రాంతమైన సుమారు 1000 మంది కూలీలు మండల కేంద్రంలో అనుకొని ఉన్నారని ఎవరి ప్రయోజనాలను ఆశించి ఎవరి స్వార్థ ప్రయోజనాల కోసం ఈ యొక్క కార్పొరేషను ప్రతిపాదన తీసుకొస్తున్నారని ఈ యొక్క ప్రతిపాదన కార్పొరేషన్ ప్రతిపాదన ఉపసంహరించుకోకపోతే సుజాతనగర్ ఉమ్మడి గ్రామ పంచాయతీ ప్రజలను అఖిలపక్ష నాయకుల్లో కలుపుకొని వ్యవసాయ కూలీలను రైతులను అన్ని వర్గాల ప్రజలను కుల సంఘాలను అన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుడతం అని కచ్చితంగా కార్పొరేషన్ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీర్ల రమేష్, మండల కమిటీ సభ్యు కాట్రాల తిరుపతిరావు, కొండే కృష్ణ, నల్లగొపు పుల్లయ్య, బాలు వెంకటేశ్వర్లు, భూక్యా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 45వ డివిజన్లో అక్రమ నిర్మాణాల పరంపర..!

**ప్లానింగ్ సెక్రటరీల చేతివాటంతో...?**


**ఆక్రమనిర్మాణాలు పెరిగిపోతున్న తీరు...!**



**విజయవాడ అక్టోబర్ 28 సూర్య న్యూస్** నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్న ప్లానింగ్ సెక్రటరీలు 45వ నగర్ న్యూ జోజి నగర్ ప్రాంతంలో ఓ నిర్మాణం చేపట్టారు ఈ నిర్మాణానికి నిబంధనలు తుంగలో తొక్కి సెల్లార్ పార్కింగ్ ప్రాంతంలో నిర్మాణం చేపట్టారు, ఈ నిర్మాణానికి బిల్డర్ ప్లాట్లుగా విభజించి బిల్డర్ కోట్లాది రూపాయల సొమ్ము చేసుకుని జేబులు నింపుకుంటున్నారు. కానీ మున్సిపల్ కార్పొరేషన్ మాత్రం భారీగా ఆదాయానికి గండి పడుతుంది. ఇదేమిటని ప్రశ్నిస్తే ప్లానింగ్ సెక్రటరీ తో మాట్లాడుకున్నామని అక్రమ నిర్మాణదారులు చెప్తున్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కి భారీగా ఆదాయానికి గండి కొడుతున్న ప్లానింగ్ సెక్రటరీలపై చర్యలు తీసుకోవాలని, ప్లానింగ్ సెక్రటరీ వ్యవస్థ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని ఈ సందర్భంగా తెలుస్తోంది. ఈ అక్రమ నిర్మాణాలపై ప్లానింగ్ సెక్రటరీ వ్యవహరించిన తీరుతో విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్పందించి ఈ ప్రాంతంలో ఉన్న ప్లానింగ్ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కొవ్వూరు గోదావరిలో స్నానం చేస్తూ మునిగి వార్డెన్ మృతి

**గోపాలపురం అక్టోబర్ 28 సూర్య న్యూస్:** ఎస్సీ హాస్టల్ వార్డెన్గా పనిచేస్తున్న కొండ్రు రామిరెడ్డి (58) కొవ్వూరు గోదావరి నదిలో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం, 3.30 సమయంలో కొండ్రు రామిరెడ్డికులం కొండరెడ్లు పోలవరం గ్రామం అనే అతను గోపాలపురం ఎస్సీ హాస్టల్లో వార్డున్ గా పనిచేస్తూ అదే హాస్టల్ లో పని చేస్తు న్న హెల్పర్ మద్రి శ్రీనివాసుతో కలసి కొవ్వూరు యానాది కాలనీలో ఒక ప్రైవేట్ ఫంక్షన్. కు వెళ్లి మద్యం సేవించి భోజనం అనంతరం కొవ్వూరు కోష్పాద క్షేత్రంలో గోదావరి నదిలో స్నానం చేయ టానికి దిగి ప్రమాదవశాత్తు రామిరెడ్డి అనే అతను గోదావరి నదిలో మునిగి మృతి చెందినాడు. రామిరెడ్డి శవం ఇంకా దొరకలేదు. శవం కోసం పోలీసులు గాలిస్తున్నట్లు తెలిపారు.




# కలపరుక్ష వాహనంపై వాడపల్లి శ్రీ వెంకటేశ్వరుడు

**ఏడువారాల వెంకన్న బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవం**

**ఆత్రేయపురం అక్టోబర్28 సూర్య న్యూస్:** కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 12వ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వాడపల్లి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. చందన స్వరూపుడైన ఏడువారాల వెంకన్న స్వామి 21న మొదలవి 29 జరిగే బ్రహ్మోత్సవాలు తిలకించేందుకు భక్తులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. వాడపల్లికి పోటెత్తిన భక్తులతో పండుగ వాతావరణం నెలకొంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేతవెంకటేశ్వర స్వామి వారు విశేష పూజలు, ప్రత్యేక సేవలు కార్యక్రమాలు నిర్వహించారు. కలపరుక్ష వాహనపై ఆలయ పరిసరాలలో వెంకటేశ్వర స్వామి ఊరేగించారు. గోవిందా గోవిందా అంటూ ఏడువారాల వెంకన్నను భక్తులు స్మరించారు. స్వామి వారి పల్లకి సేవలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు దంపతులు, లోల్ల సర్పంచ్ కాయల జగన్నాథం దంపతులు పాల్గొని స్వామివారి పల్లకిని మోశారు. ఆలయం వారు ఏర్పాటుచేసిన డప్పుల వాయిద్యాలు, హిందూ సంస్కృతి నాట్యాలు, కేరళ వాయిద్యాలు, కోలాటం కార్యక్రమాలు వచ్చిన భక్తులు చూసి తిలకించారు.











### రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి

# అండగా నిలబడదాం

**: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 28 సూర్య న్యూస్** పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ హాలు నందు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేయడానికి పోలీసు అధికారులు మరియు సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరం ద్వారా 130 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా,నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు జిల్లా ప్రజలు,యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. రక్తదానం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురై తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి,గర్భిణీ స్త్రీలకు,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలను నిలబెట్టడంలో మన వంతు బాధ్యత నిర్వహించొచ్చని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే రక్తదానం చేసిన పోలీసు అధికారులు సిబ్బంది మరియు స్థానికులకు పండ్లను,బిస్కెట్ ప్యాకెట్లను పంచారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తో పాటు సిఐలు,ఎస్ఐలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,చుంచుపల్లిసీఐవెంకటేశ్వర్లు,కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్,జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు మరియు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.





## హిందూపురంలో మహిళ ఆత్మహత్యాయత్నం



**హిందూపురం అక్టోబర్ 28సూర్య న్యూస్** పట్టణంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో సోమవారం ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగింది. వివరాల్లోకెళ్తే కొట్నూరుకు చెందిన బోయ సునీతమ్మ అనే మహిళ అంబేద్కర్ సర్కిల్ వద్ద ఓ భవనం పైన ఎక్కి ఆత్మహత్యయత్నం చేసుకొంటానని హల్చల్ చేసేంది. వెంటనే స్థానికులు గమనించి ఆమెను కాపాడేందుకు పోలీసులు రంగంలోకి దిగి ఆమెను వన్ టౌన్ స్టేషన్ కుతరలించారు. అయితే తమకు అధికార పార్టీ తరపునవారు వేధిస్తున్నారని వాపోయారు. అధికార పార్టీ వేధింపులు తాళలేక మనస్థాపానికి గురై ఈ ఆత్మహత్యాయత్నంకు కారణమని ఆమె తెలిపారు. ఆమె వై ఎస్ ఆర్ పార్టీకి చెందిన మహిళ అని పలువురు తెలిపారు.

### దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకునేలా

# చర్యలు చేపట్టాలి : అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 28 సూర్య న్యూస్** జిల్లా ప్రజలు సురక్షిత, ఆనందమయ దీపావళి జరుపుకునే లాగా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి జిల్లా అధికారులతో దీపావళి టపాసుల షాపులు ఏర్పాట్లు, చేపట్టాల్సిన చర్యలు మరియు జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31న జరుపుకునే దీపావళి పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. పోలీస్,మున్సిపల్, రెవెన్యూ మరియు పంచాయతీ తదితర శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. కొత్తగూడెం ప్రకాశం మైదానంలో టపాసుల దుకాణాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. బాణాసంచా దుకాణాలు ఏర్పాటు కు అనుమతుల మంజూరు లో నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. అగ్నిమాపక శాఖ ఎన్ఓసి, మున్సిపల్ మరియు గ్రామపంచాయతీ ల అనుమతులు కచ్చితంగా ఉండాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ ఒక్కరూ బాణాసంచా దుకాణాలు నిర్వహించకూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే దుకాణాలను సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టాళ్లలోనే టపాసులు కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడపడితే అక్కడ బహిరంగంగా బాణాసంచా దుకాణాలు నిర్వహిస్తే విక్రయదారుడుపై కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. షాపులు పేలుడు రహిత అయి ఉండాలన్నారు. షాపుకు షాపుకు కనీసం మూడు మీటర్ల దూరం పాటించాలన్నారు. ఎదురెదురుగా షాపులు ఏర్పాటు ఉండరాదు అన్నారు. నిషేధిత టపాసులు అమ్మకుండా నిగా పెట్టాలన్నారు. నిబంధనల మేరకు షాపులు ఏర్పాటు చేస్తున్నారా లేదా అని రెవెన్యూ అధికారులు తనిఖీ చేయాలన్నారు. దుకాణాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో వాహనాల పార్కింగ్ కు తగు చర్యలు చేపట్టాలన్నారు. మైదానంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు ముందస్తు జాగ్రత్తలలో భాగంగా ఇసుక,వాటర్ ట్యాంకులు, ఫైరింజన్లు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ శాఖ వారు షాపులో నిర్వహిస్తున్న వారికి తాత్కాలిక మీటర్లు అందజేయాలని, ఏ విధంగా అతుకుల వైర్లు మరియు లూస్ కనెక్షన్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్య శాఖ వారు హెల్త్ సూపర్వైజర్స్, ఏఎన్ఎంలతో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, డ్రెస్సింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలని దీపావళి పండుగ రోజు స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చంద్రశేఖర్,కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు మధు, దామోదర్, , కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతి కుమార్ , మరియు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డివామి దగ్ధం



**విడవలూరు అక్టోబర్ 28 సూర్య న్యూస్** మండలంలోని దంపూరు గ్రామానికి చెందిన కె రాజా అనే వ్యక్తి గడ్డివామి దగ్ధమైన ఘటన సోమవారం వేకువన చోటుచేసుకుంది. బాధితుడు కథనం మేరకు తాను 9 ఎకరాలకు చెందిన గడ్డివామిని ఏర్పాటు చేసుకున్నానని తెలిపారు. అయితే సోమవారం వేకోజమున తన గడ్డివాము నుంచి మంటలు రావడానికి స్థానికులు గుర్తించే తనకు తెలిపారని వెల్లడించారు. దీంతో అందరు సహకారంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేసినప్పటికీ అదుపులోకి రాకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించమని తెలిపారు. దీంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. అయితే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులే తమ గడ్డివామికి నిప్పు పెట్టి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం..!

**గృహాల మధ్య మందు గుండి సామాగ్రి విక్రయం..?**

**నిబంధనలు ఉల్లంఘించి అక్రమ అమ్మకాలు..!...గతంలో జింఖానా మైదానంలో మందు గుండు సామాగ్రి పేలి మృత్యువాత..?**

**అయినా తీరు మారని దీపావళి సామాగ్రి అమ్మకం దారులు..!...మామూళ్ల మత్తులో ఫైర్ అధికారులు..?**

**విజయవాడ అక్టోబర్ 28 సూర్య న్యూస్** జన నివాసాల మధ్య మందు గుండు సామాగ్రి అమ్మకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు గట్టు వెనక ప్రాంతంలో దీపావళి మందు గుండి సామాగ్రి గట్టు వెనక సిండికేట్ అయ్యారు. ఈ సిండికేట్ చెప్పినట్లుగానే పలువురు పోలీసులు ఫైర్ అధికారులు నడుచుకుంటున్నారు. ఇందుకు తగ్గట్టుగానే ఫైర్ సేఫ్టీ నుంచి అనుమతులు తీసుకున్నామని చెబుతూనే అమ్మకాలు జరిపే సమయంలో నిబంధనలు ఏమాత్రం పాటించడం లేదు, దీపావళి సామాన్లు అమ్ముకందారులు విడిగా దీపావళి సామాగ్రి అమ్మతో చుట్టుపక్కల వారి అనుమతులు కూడా తప్పనిసరి మాకు ఎటువంటి అభ్యంతరం లేదని చుట్టుపక్కల వారు అనుమతి ఇక్కడ లేకుండానే నివాసాల మధ్యలో అమ్మకాలు జరుపుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు, మామూళ్ల కి అలవాటు పడి ఫైర్ అధికారులు, పోలీసు అధికారులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు మామూళ్లకు కక్కుర్తి పడే వీరి అమ్మకాలను ప్రోత్సహిస్తున్నారు. ఈ సందర్భంలో జింఖానా మైదానంలో దీపావళి ముందు ఉండి సామాగ్రి పేలడంతో పలువురు మృత్యువాత పడిన సంఘటన ఈ ప్రాంతంలో చుట్టుపక్కల వారు గుర్తు చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు ఫలంగా పెట్టి తమ వ్యాపారాలను కోట్ల రూపాయలు వ్యాపారం సాగిస్తున్నారు, ప్రధానంగా బైపాస్ రోడ్ లో వంశీ, నందిపాటి మరియు ఘంటసాల ఫైర్ వర్క్స్ వారి ప్రమాదకరమైన అరాచకాలు నివారిస్తాలా లేదా ప్రమాదం జరిగింతర్వాత ఎక్స్గ్రేషియా ప్రకటించి చేతులు దులుపుకుంటారా. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అక్రమ వ్యాపారాలు చేస్తున్న దీపావళి ఫైర్ వర్కర్స్ వారి నుంచి ప్రజల ప్రాణాలను కాపాడి, భవిష్యత్తులో ఎలాంటి చర్యలు ఎవరు చేయకుండా చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.






సూర్య
మంగళవారం 29 అక్టోబర్, 2024

# ప్రభుత్వంపై తిరగబడిన విద్యార్థులు

**మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలి**

**వర్సిటీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్**

**జీ ఓ నెంబర్ 77ను రద్దు చెయ్యాలి**

**పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వాలి**

**సమస్యలు పరిష్కరించకపోతే కలెక్టరేట్ ను ముట్టడిస్తాం**

**కావలి అక్టోబర్ 28 సూర్య న్యూస్** గత ఐదు సంవత్సరాల విద్యారంగంలో అవలంబిస్తున్న విధానాలు వ్యతిరేకిస్తూ విద్యారంగంలో పడుతున్న ఇబ్బందులను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కావలి ఆర్డీవో కార్యాలయం నందు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.. అనంతరం కావలి ఆర్డిఓ వంశీకృష్ణకు విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ బకాయిలు విడుదల మాటేమిటి అంటూ ప్రశ్నించారు గత ప్రభుత్వం విద్యా దీవెన వసతి దీవెన నిధులు కింద 3,480 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉంచిందన్నారు. దీని వలన చదువు పూర్తి చేసి విద్యార్థులు సర్టిఫికెట్ కోసం పడరాని పాట్లు పడుతున్నారన్నారు. చివరికి అప్పు చేసి కాలేజీకి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారన్నారు. ఏ ప్రభుత్వమైనా బకాయిలు ఉంచితే నూతన ప్రభుత్వం వాటిని విడుదల చేయాలని కానీ ఈ ప్రభుత్వంలో విడుదల చేయకుండా జాప్యం చేస్తుందని మండిపడ్డారు... అలాగే జీవో 77ను రద్దు ఎప్పుడు చేస్తారంటూ ప్రశ్నించారు. గతంలో జీవో 77 అమల్లో ప్రైవేటు విద్యాసంస్థల్లో పీజీ చదువుకుంటున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ నిలిపివేసిందన్నారు ఉన్నత చదువులు చదవాలి అనుకుంటే విద్యార్థులు ఫీజులు కట్టి చదవలేక చదువుకు దూరం అవుతున్నారన్నారు. లక్షల్లో విద్యార్థులు నష్టపోయారన్నారు. ఉన్నత విద్య చదివే వారికి 50 శాతం పెంచాలనే లక్ష్యం నెరవేరాలంటే ఈ జీవు రద్దు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.. డిగ్రీ హాస్టల్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని కోరారు. పోస్టులను భర్తీ చేయాలని వాళ్లు డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల నుండి వర్సిటీలు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ కావడం లేదని అధ్యాపకులు లేక వర్సిటీలు వెలవల బోతున్నాయని అన్నారు. ఒక్క ఆధ్యాత్పకులు కూడా లేని డిపార్ట్మెంట్లో ఉన్నాయన్నారు.చివరికి కోర్సులు ఎత్తివేసరన్నారు, 3,220వ అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటి వరకు ఊసే లేదని మండిపడ్డారు.. ప్రధానంగా పెండింగ్లో ఉన్న 3480 కోట్ల విద్యా దీవెన వసతి దీవెన రూపాయలు విడుదల చేయాలన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటు పరం చేయొద్దు అని కోరారు. సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. వీటన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే నవంబర్ ఆరో తారీఖున పెద్ద సంఖ్యలో కలెక్టరేట్ నీ ముట్టడిస్తామని హెచ్చరించారు.







**జనసేన పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు**

# నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రారంభించిన జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 28 సూర్య న్యూస్** ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 38 వ డివిజన్ కు చెందిన 300 మంది బాధిత కుటుంబాలు సహృదయంతో తక్షణమే స్పందన జనసేన రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ ఆధ్వర్యంలో దాత పెదన జనసేన ఇంచార్జ్ దాసరి సత్యనారాయణ సహకారంతో జనసేన పార్టీ తరుపున బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పున్నమి ఘాట్ నందు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల వరదల కారణముగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సహాయం పొందనటు వంటి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 38 వ డివిజన్ కు చెందిన 300 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఈ సందర్భంగా ఉదయభా ను మాటాడుతూ ఇటీవల వరదల కారణముగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సహాయం పొందనటువంటి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 38 వ డివిజన్ కు చెందిన 300 కుటుంబాలు ఉప ముఖ్యమంత్రి కొణిదల. పవన్ కళ్యాణ్ ని కలిసి తమ సమస్యను తెలియజేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడుగా ప్రభుత్వ నిబంధనలకు మేర సహాయం చేయలేదని తెలిపారు. ఈ కారణముగా జనసేన పార్టీ తరుపున సహ యం చేయటకు పిలుపునివ్వగా జనసేన రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ ఆధ్వర్యంలో దాత పెదన జనసేన ఇంచార్జ్ దాసరి సత్యనారాయణ సహకారంతో జనసేన పార్టీ తరపు న ఒక్కో కుటుంబానికి రూ 1200 విలువ చేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ బాడిత శంకర్ , విజయవాడ నగర జనసేన నాయకులు లింగం శివ ప్రసాద్ తమ్మిన లీలా విజయలక్ష్మి మూర్తి గన్నవరం నియోజకవర్గం జనసేన నాయకులు గరికిపాటి శివ పాల్గొన్నారు





## జనసేన మహిళా సాధికార కమిటీ అధ్యక్షురాలు

**గోకాడ సూర్యావతికి ఎమ్మెల్యే దంపతులు సత్కారం**

**తూర్పుగోదావరి /సీతానగరం అక్టోబర్ 28 సూర్య న్యూస్:** ఎంపీడీవో కార్యాలయం ప్రజల నుండి అర్జీలు స్వీకరణ అనంతరం సీతానగరం మండలం జనసేన పార్టీ మహిళా సాధికార కమిటీ అధ్యక్షురాలు గోకాడ సూర్యావతి ని సోమవారం రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు సత్కరించారు. సీతానగరం మండలానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ దంపతులు ఎంపీడీవో కార్యాలయం వద్ద గోకాడ సూర్యావతి ని సాలువాతో సత్కరించారు. సీతానగరం వెలంపేట గ్రామానికి చెందినటువంటి మహిళా విభాగంలో జనసేన పార్టీ సూర్యవతికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.సూర్యావతిని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి సూర్యావతి మరింతగా కృషి చేయాలన్నారు.



# నాసిరకంగా స్త్రీ శక్తి భవనం..!

**భవనం మొత్తం కుంగి పగుళ్లు..?...ఎమ్మెల్యేను ఆశ్రయించిన అధికారులు...కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు**

**బూర్గంపాడు అక్టోబర్ 28 సూర్యన్యూస్:** డ్వాక్రా సంఘాల మహిళలకు అవగాహన కార్యక్రమాలు తర్ఫీదు కార్యక్రమాలు రైతులకు అధునాతన వస్తువులు అందజేత తదితర కార్యక్రమాలను నిర్వహించే కార్యాలయం ఇటీవల నిర్మాణం చేశారు. రెండు సంవత్సరాలకి భవనం మొత్తం కుంగిపోయి పగుళ్లు బయట పడి భవనం కూలిపోయే పరిస్థితికి వచ్చింది.

**నిర్లక్ష్యంగా నిర్మాణం:-** ప్రభుత్వ నిర్మాణాలంటే కాసుల కోసం కక్కుర్తి పడి ఇష్టానుసారంగా భవనాలు నిర్మాణం చేస్తూ జోబును నింపుకుంటున్న కాంట్రాక్టర్లు ఉన్నారని తెలియజేసేందుకు నిదర్శనంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో ఉన్నటువంటి స్త్రీ శక్తి భవనమే అందుకు ప్రత్యక్ష సాక్ష్యం. యు టైప్ లో నిర్మాణం చేసిన భవనం మొత్తం ఎక్కడికి అక్కడ పొంగిపోయి అందరిని వెక్కిరిస్తూ ఉంది. పగులుతో ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో ప్రస్తుతం భవనం కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు స్థానిక పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు దృష్టికి భవనం పరిస్థితి తీసుకువెళ్లారు. ఆయన కూడా వెంటనే దానిపై చర్యలు తీసుకుంటానని భవనానికి మరమ్మతులు చేయటమా నూతన భవనం నిర్మాణం చేయటమ చూస్తానని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు జరగలేదు భవనము అలాగే ఉంది. కట్టిన కాంట్రాక్టర్ పై చర్యలు కూడా తీసుకున్నట్లుగా ఏమీ కనిపించలేదు. ఇలాంటి నిర్మాణాలు చేసి కాంట్రాక్టు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సదరు కాంట్రాక్టర్ కు మరో భవనం కట్టుబడి కి ఇవ్వకుండా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుతూ ఉన్నారు.ప్రభుత్వ సొమ్మును జేబులో నింపుకొని ఇష్టానుసారంగా నాసిరకంగా నిర్మాణాలు చేస్తూ కొత్తగా నిర్మాణం చేసిన భవనాలు కొద్దిరోజులకే పొంగిపోవడం పగులు రావడం శిథిలావస్థ స్థితికి చేరటం చాలా దురదృష్టకరం ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా సదరు కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.






**ఉచిత స్క్రీనింగ్ టెస్టును**

# సద్వినియోగం చేసుకోండి

**క్యాన్సర్ రహిత కోవూరే ఎమ్మెల్యే లక్ష్యం**

**విడవలూరులో ప్రారంభమైన స్క్రీనింగ్ టెస్ట్ లు**

**విడవలూరు అక్టోబర్ 28 సూర్య న్యూస్** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మంచి మనసుతో చేపట్టిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నాయకులు కోరారు. ఈ మేరకు మండల కేంద్రమైన విడవలూరు లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం నుంచి పింక్ బస్సు సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ రహిత కోవూరు లక్ష్యంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన ఈ బహుత్తర కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. కోవూరులో ఏ ఒక్కరు క్యాన్సర్ తో బాధపడకూడదు అన్న మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా 35 సంవత్సరాలు పైబడిన మహిళలు ఉచితంగా లభించే ఈ సేవలను సద్వినియోగం చేసుకొని ప్రాథమిక దశలోనే క్యాన్సర్ లక్షణాలను గుర్తించేందుకు మంచి అవకాశం అన్నారు. దాదాపు 25 వేలు ఖర్చుతో కూడిన ఈ పరీక్షలను ఎమ్మెల్యే సహకారంతో ఉచితంగా చేయడం అభినందనీయమన్నారు. అనంతరం స్థానికంగా నూతనంగా నిర్మించిన వైద్యశాల అదనపు భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఇన్చార్జి శ్రీధర్ రెడ్డి, నాయకులు సత్యం రెడ్డి, శ్రీహరి రెడ్డి, వంశీకృష్ణారెడ్డి, చైతన్య, శ్రీనివాసులు, గోవర్ధన్ రెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.







## కార్తీకపౌర్ణమి సందర్భంగా అరుణాచలం గిరిప్రదక్షిణకు ప్రత్యేక బస్సులు

**కావలి అక్టోబర్ 28 సూర్య న్యూస్** కార్తీకపౌర్ణమి సందర్భంగా కావలి నుండి అరుణాచలం గిరిప్రదక్షిణకు వెళ్లే భక్తుల కొరకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఎపియస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ఈ బస్సులు నవంబర్ 14వ తేదీన ఉదయం కావలిలో బయలుదేరి సాయంత్రం అరుణాచలం చేరుతాయని, గిరిప్రదక్షిణ అనంతరం 15వ తేదీ అరుణాచలంలో బయలుదేరి కావలికి తిరిగివస్తాయని అయన వివరించారు. టికెట్ ధర 1400 రూపాయలు మాత్రమే అని, రద్దీ దృష్ట్యా భక్తులు తమ సీట్లను ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలని, టికెట్ బుకింగ్ చేసుకోదలచిన వారు సర్వీస్ నెంబర్ :94472 కొరకు www.apsrtconline.in నందు బుకింగ్ చేసుకొనవలెను లేదా కావలి బస్టేషన్ నందు రిజర్వేషన్ కౌంటర్ లో బుకింగ్ చేసుకొనవచ్చునని ,36 టిక్కెట్లు ఒకే బ్యాచ్ నందు ఉన్న ఎడల వారికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయగలమని,అవసరమైతే అదనంగా ఎన్ని బస్సులైనా నడిపేందుకు సిద్ధంగా ఉన్నామని డియం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇతర వివరాలకు, 9849850498 (మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ),9966009395 (అసిస్టెంట్ మేనేజర్ ), 9493913989 (ట్రాఫిక్ సూపరింటెండెంట్ ) ఫోన్ నంబర్లను సంప్రదించాలని అన్నారు. కావున కావలి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని డియం రాపూరు శ్రీనివాసులు కోరారు.



**ఐటిఐ విద్యార్థులు శిక్షణ నైపుణ్యాలను**

# పెంపొందించుకోవాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**మణుగూరు అక్టోబర్ 28 సూర్య న్యూస్:** ఐటిఐ విద్యార్థులు శిక్షణ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. సోమవారం మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ని సందర్శించిన ఆయన ఐటీ లో శిక్షణకు సంబంధించిన కోర్సుల వివరాలు, ప్రాక్టికల్స్ కు సంబంధించిన మెటీరియల్స్ గురించి తెలుసుకున్నారు. వివిధ ట్రేడ్లకు సంబంధించిన వివరాలను గురించి ఆయన ట్రేడ్ ఇన్స్ట్రక్టర్లతో మాట్లాడి తెలుసుకున్నారు.అన్ని ప్రాక్టికల్స్ ల్యాబ్లను పర్యవేక్షించారు.ల్యాబ్ లలో యంత్రాల పనితీరు గురించి, విద్యార్థులకు ఇస్తున్న శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల విద్యార్థులకు అందజేసిన బుక్స్ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంచిగా చదువుకొని ఒక మంచి టెక్నీషియన్ గా ఎదగాలన్నారు. ఐటీఐ ల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామన్నారు. అనంతరం ఐటి ప్రాంగణంలో ఉన్న గ్రంథాలయాన్ని, ఏటీసీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఏటీసీ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్, ట్రైనింగ్ ఆఫీసర్ జి రవి, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఏటీవోలు ఎం శ్రీనివాసరావు, జీవీ కృష్ణారావు, ఏ నరసయ్య, వేణుగోపాల్, సూపర్డెంట్ టి ఎన్ జ్యోతిరాణి సిబ్బంది పాల్గొన్నారు.





**ఎన్.ఎస్.పి కాల్వలపై గండ్లు పూడ్చివేతకు**

# యుద్ధప్రాతిపదికన చర్యలు

**శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఆదేశాలు**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 28 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ పరిధిలోని నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ (ఎన్.ఎస్.పి) కాల్వలపై ఇటీవల అకాల వరదల ధాటికి పడిన గండ్లు పూడ్చివేతకు యుద్ధప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సంబంధిత అధికారులను ఆదేశించారు మైలవరం పట్టణంలోని శాసనసభ్యులు వారి కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కృష్ణప్రసాదు ఎన్.ఎస్.పి అధికారులతో సోమవారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ కొండపల్లి మేజర్ జక్కంపూడి మేజర్ చెవుటూరు మేజర్, వెల్వడం మేజర్ జమలాపురం మేజర్ రంగాపురం మేజర్, నూజివీడు మైలవరం బ్రాంచ్ కాల్వలకు ఇటీవల సంభవించిన ఆకస్మిక వరదలకు పలుచోట్ల గండ్లు పడ్డాయన్నారు. దాని కారణంగా ఆయకట్టుకు సాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు గండ్లు పూడ్చివేతతో ఎన్.ఎస్.పి జలాలు సవ్యంగా సరఫరా అయ్యేవిధంగా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. నవంబర్ 15 నుంచి సాగర్ జలాలు విడుదల చేయనున్న దృష్ట్యా ఎటువంటి ఆటంకాలు లేకుండా కాల్వలకు మరమ్మత్తులు చేపట్టి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో సాగునీరు సరఫరా చేసి చెరువులను నింపాలన్నారు. రైతులతో సమన్వయం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్.ఎస్.పి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితర అధికారులు స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎంపీలు అర్హతకు మించిన వైద్యం చేయడం చట్టరీత్యా నేరం

**ప్రభుత్వ వైద్యాధికారిణి వాణిశ్రీ**








**ప్యాపిలి అక్టోబర్ 28 సూర్య న్యూస్ :** ఆర్ఎంపీలు అర్హతకు మించిన వైద్యం చేయడం చట్టరీత్యా నేరమని ప్యాపిలి పట్టణ ప్రభుత్వ వైద్యాధికారిణి వాణిశ్రీ అన్నారు.ప్యాపిలి పట్టణంలోని పలు ఆర్ఎంపి క్లినిక్ లపై ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో భాగంగా క్లినిక్ లో పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం, చిన్న చిన్న సమస్యలకు రోగులకు సెలైన్ బాటిల్ ఎక్కించడంతో పాటు కాలం చెల్లిన మందులను గుర్తించారు.మెడికల్ షాప్ నిర్వాహణకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను పాటించాలని కాలం చెల్లిన మందులు రోగులకు విక్రయించకూడదని హెచ్చరించారు. పట్టణంలోని ఆర్ఎంపీ కేంద్రాలన్నిటిని తనిఖీ చేస్తానని, తనిఖీలలో పరిశీలించిన అంశాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకుడు రాఘవేంద్ర గౌడ్, హెల్త్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### కాకినాడ ఎంపీ తీరుకు వ్యతిరేకంగా
## ఎమ్మెల్యే అనుచరుల బైటాయింపు

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 28 సూర్య న్యూస్** ఆంధ్ర పత్రిక కాకినాడ నగరంలో దీపావళి బాణాసంచా దుకాణాల ఏర్పాటు విషయంలో కాకినాడ ఎంపీ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే



అనుచరుల మధ్య వివాదం రేగింది. కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తీరుకు వ్యతిరేకంగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అనుచరులు రోడ్డుకు అడ్డంగా పడుకుని నిరసన వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ ఆర్టీవో కార్యాలయం ఎదురుగా ఈ నిరసనలను ఎమ్మెల్యే అనుచరులు చేపట్టారు. దీపావళి బాణాసంచా దుకాణాల ఏర్పాటు విషయంలో తమ వారికి రాకుండా ఎంపీ వారి అనుచరులు అడ్డుకున్నారని నినాదాలు చేశారు. అంతేకాకుండా కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వైసీపీ నేత సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కనుసన్నులలో పనిచేస్తున్నారంటూ నినాదాలు చేశారు. కాకినాడ నుండి రాజమండ్రి వెళ్తున్న నాన్ స్టాప్ బస్సును కొంతసేపు టీడీపీ శ్రేణులు అడ్డగించడంతో ట్రాఫిక్ను పోలీసులు మళ్లింపు చర్యలు చేపట్టారు. ఈ సమస్యపై కాకినాడ ఆర్డిఓ ఎస్ మల్లిబాబును వివరణ కోరగా కాకినాడ పరిధిలో 128 దుకాణాలకు గాను 127 దుకాణాలకు కేటాయింపులు జరిగాయని వాటిలో ఒక్కదానికి మాత్రమే నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో అనుమతులు ఆపమన్నారు. ఆ దుకాణం కాకినాడ మెయిన్ రోడ్లో ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య, ఇరువైపులా దుకాణాలు ఉండటంతో అనుమతిని ఆపామన్నారు. కాకినాడ ఎంపీపై ఎమ్మెల్యే అనుచరులు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టడం నగరంలో చర్చనీయాంసంగా మారింది.

## జస్టిస్ అంబటి లక్ష్మణరావు సేవలు అజరామం

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 28 సూర్య న్యూస్** జస్టిస్ అంబటి లక్ష్మణరావు అహ్మదాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా పదవి విరమణ అనంతరం అవినీతి నిర్మూలన ఎన్నికలలో



సంస్కరణల కోసం వారు చేసిన కృషి మరువలేనిదని పలువురు వక్తలు పేర్కొన్నారు వారి సంస్మరణ సభ వీక్షణ పద్ధతిలో ఎన్నికల నిఘా వేదిక జాతీయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ రావు చెలికాని గ మాట్లాడుతూ జస్టిస్ లక్ష్మణరావు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులుగా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారనీ, మంచి పరిపాలన రావాలనె ఆకాంక్షతో ఎన్నికల నిఘా వేదిక ను ఏర్పాటుచేసి పారదర్శకత తో కూడిన ఎన్నికల కొరకు కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ లక్ష్మణరావు ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ఎన్నికల నిఘా వేదిక తరపున సంతాపం తెలియజేస్తూ వారి ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ సామాజిక వేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ వారితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. విజయవాడలో స్వాతంత్ర సమరయోధుల భవనంలో వారి అధ్యక్షతన ఎన్నికల నిఘా వేదిక ఆంధ్రప్రదేశ్ శాఖను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిఘా వేదిక బాపట్ల జిల్లా బాధ్యులు పీసీ సాయిబాబా మాట్లాడుతూ జస్టిస్ లక్ష్మణరావు సమాజంలో మార్పును తన పుట్టిన ఊరు అయిన వెల్లలూరు నుండే ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు డాక్టర్ పి సి సాయి బాబా, కె. కరుణాకర్ వి వి రావు ఎం నాగేశ్వరరావు, అబ్దుల్ నబి రసూల్ దాసరి ఇమ్మానియేల్ సురేష్ సహాయం, భానుజా సయ్యద్ జిలాని తదితరులు వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఎన్నికల నిఘా వేదిక భవిష్యత్తులో కూడా వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సంకల్పించారు. కాగ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వివిధ జిల్లాల ఎన్నికల నిఘా వేదిక బాధ్యులు పాల్గొన్నారు.

## ఆగని దౌర్జన్య కాండ - విలేఖర్లపై ఆగని దాడులు

**మొన్న ఓ విలేఖరి ఇంటిపై రాళ్లతో దాడి...నేడు ఇంకో విలేఖరి కారు అద్దాలు ధ్వంసం**






**చర్ల అక్టోబర్ 28 సూర్య న్యూస్ :** ప్రజాస్వామ్యంలో పత్రిక విలేఖర్లకు స్వేచ్ఛ ఉంటుందని ఆ స్వేచ్ఛను హరించే హక్కు ఎవరికీ లేదని పలువురు మేధావులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజలకు ఉపయోగపడే కథనాలను రాస్తూ సమాజం మేలు కోసం పని చేస్తోన్న మీడియాపై దౌర్జన్య కాండ పెరిగిపోతోంది. మొన్న గంజాయి వినియోగంపై రాసిన ప్రజా జ్యోతి విలేఖరి ఇంటిపై రాళ్లతో దాడులు చేశారు. నిన్న విచ్చలవిడి గుడుంబా విక్రయాలపై కథనం ప్రచురితమైనందున మనం ప్రతినిధి కారు అద్దాలు ధ్వంసం చేసి వారి గుండాయిజానికి అడ్డు అదుపూ లేదని నిరూపించుకుంటు న్నారనిపిస్తోంది. విలేఖర్లను నేరుగా ఎదుర్కోలేని అక్రమార్కులు ఇలా దొంగ దెబ్బలకు దిగుతున్నారని దీంతో విలేఖర్ల మనో స్థైర్యం దెబ్బతీసి భయభ్రాంతులకు గురి చేసేందుకు వరుస దాడులకు పాల్పడుతున్నారు. ఇలా వారి ఆగడాలకు ఫుల్ స్టాప్ పెట్టకపోతే వారు మరింత ముందుకు వెళ్లి ప్రాణ నష్టానికి కూడా వెనుకాడారని కొంతమంది మేధావులు ముందే హెచ్చరిస్తున్నారు. మరిన్ని వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం 'మనం' ప్రతినిధి కారు అద్దాన్ని కొంతమంది గుర్తుతెలియని దుండగులు ఆదివారం అర్ధరాత్రి ధ్వంసం చేశారు. తన ఇంటి పక్కనే గల కారు పార్కింగ్ షెడ్డులో పార్కింగ్ చేసిన టీఎస్ 28 సీ 3234 నెంబర్ గల సియాజ్ కారు వెనుకవైపుగల అద్దాన్ని రాళ్లు, ఇనుప రాడ్లతో పగలగొట్టారు. ఒకవేళ ఇదేంటని ఆపడానికి వచ్చిన వారిని సైతం ఇంకేమీ చేస్తారోనని ఊహిస్తే ఒళ్లు గగుర్పొడుస్తోంది. గుడుంబా, గంజాయి బ్యాచ్ ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. బాధిత విలేఖరి సీఐ రాజు వర్మకు ఫిర్యాదు చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఐ దాడులకు పాల్పడిన వారిని ఉపేక్షించేదిలేదని, సీసీ కెమెరాలను పరిశీలించి దాడికి దిగిన వారిని గుర్తిస్తామని భరోసానిచ్చారు.

**విలేఖర్లపై దాడికి ఖండన:–** సీనియర్స్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మురళీకృష్ణ కారును ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీయుడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా ప్రభుదాస్, సీనియర్ విలేఖరి కొంగూరు రమణరావులు డిమాండ్ చేశారు. ప్రజా స్వామ్యంలో దాడుల సంస్కృతి మంచిది కాదని, దాడిని విలేఖర్లు దొడ్డి హరి నాగవర్మ నుతార్ రుషి కుమార్, దోని, బొబ్బిలిపాటి కిరణ్, శివరాజుల కిషోర్, అలవాల సతీష్, మచ్చా రాజు, గూబ సురేష్, రాజేష్, నాంపల్లి సాగర్, శ్రావణ్, రాధిక, లక్ష్మణ్, సునిల్, భాను ప్రకాష్ లు ఖండించిన వారిలో ఉన్నారు.

## అచ్చిబాబు ను పరామర్శించిన సీనియర్ నాయకులు



**కొవ్వూరు అక్టోబర్ 28 సూర్య న్యూస్ :** మండలంలోని పెనకనమెట్ట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కే.వెంకట్రావు మరియు ధర్మవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులైన వెంపాటి యుగంధర్ తల్లి అయిన సూర్యకాంతం ఇటీవల కాలంలో మరణించడంతో కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెండ్యాల అచ్చిబాబు ధర్మవరంలోని వారి స్వగృహంలో కలిసి వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో కంఠమని రామకృష్ణ , సూరపనేని చిన్ని , మద్దిపట్ల శివరామకృష్ణ మరియు అయనతో పాటు తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక రాజధాని వైజాగ్ క్రీడల్లో కూడా ముందుండాలి :ఎంపి కేశినేని శివనాథ్

**ఎ.యులో శ్రీరామనేని కోదండరామయ్య క్రీడా భవనం ప్రారంభం..అథ్లేట్ జ్యోతి ఎర్రాజీను సన్మానించిన ఎంపి కేశినేని శివనాథ్, ఎంపి శ్రీభరత్**

**విజయవాడ అక్టోబర్ 28 సూర్య న్యూస్ :** రాష్ట్రంలో ఆర్థిక రాజధాని వైజాగ్ అన్నిరంగాల్లోకి విస్తరిస్తుంది. ఇక్కడ ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలు, సౌకర్యాలు అందుబాటులో వున్నాయి. వైజాగ్ క్రీడల్లో కూడా ముందుండాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. వైజాగ్ లోని ఆంధ్రా యూనివర్శిటీలో సోమవారం జరిగిన శ్రీరామనేని కోదండరామయ్య క్రీడాభవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపి శ్రీభరత్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణ బాబు, పీజీవీఆర్ నాయుడు (గణబాబు) లతో కలిసి పాల్గొన్నారు.




వీరంతా ముందుగా కోదండ రామయ్య విగ్రహానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖ నుంచి ఒలింపిక్స్కు తొలి అథ్లెట్గా ఎంపికైన జ్యోతి ఎర్రాజీ ను ఎంపి కేశినేని శివనాథ్, ఎంపి శ్రీభరత్ ఘనంగా సన్మానించారు. జ్యోతి ఎర్రాజీ రూ. 5లక్షల చెక్క్ ను సీరమనేని శ్రీనివాసరావు, నేదురమల్లి గౌతం రెడ్డి అందజేశారు. అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో క్రీడలకు గుర్తింపు తెచ్చి, వాలీబాల్ సహా అన్ని క్రీడల అభివృద్ధికి విశేష కృషి చేసిన కోదండ రామయ్య అందరి మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన సేవలను కొనియాడారు. శ్రీరామనేని కోదండ రామయ్యగా కాకుండా వాలీబాల్ కోదండ రామయ్యగా ప్రాచుర్యం సంపాదించుకున్నాడన్నారు. వాలీబాల్ రంగంలో ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్దిన కోదండ రామయ్య విజయవాడ పార్లమెంట్ నియోజక వర్గంలోని శనగపాడుకి చెందిన వ్యక్తి కావటం తమకెంతో గర్వకారణం అన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొనటం తనకి దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. వైజాగ్ లో ఎంతో మంది క్రీడాకారులు కోదండ రామయ్య శిక్షణ ఇచ్చి వారు ద్రోణచార్య, అర్జున్ అవార్డులు అందుకునేలా తయారు చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలు, క్రమశిక్షణ, క్రీడా శిక్షణ ఎంతోమందిలో క్రీడా స్ఫూర్తి రగిలించిందన్నారు. కొదండ రామయ్య వారసత్వాన్ని కొనసాగిస్తూ క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఆయన పేరున స్పోర్ట్స్ విభాగానికి భవనం నిర్మించి అందించిన కొదండ రామయ్య కుమారుడు శ్రీధర్తో పాటుగా కుటంబసభ్యుల్ని అభినందించారు. కార్యక్రమంలో ఏ.యూ విసి ఆచార్య జి. శశిభూషణరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్,ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ. నరసింహ రావు,శ్రీ రామనేని కోదండ రామయ్య సోదరుడు ఏ పి ఒలింపిక్ అసోసియేషయిన్ మెంబెర్ శ్రీరామనేని రామలింగ ప్రసాద్,క్రీడా విభాగాధిపతి ఆచార్య పల్లవి, సంచాలకులు ఆచార్య ఎన్. విజయ మోహన్, విశ్రాంత ప్రిన్సిపల్ ఆచార్య బి ప్రసాదరావు, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ప్రొఫెసర్ షారోన్ రాజు,కోదండరామయ్య కుటుంబ సభ్యులు, అర్జున ద్రోణాచార్య అవార్డు గ్రహీతలు, కోదండ రామయ్య శిష్యులు, ఒలింపిక్ విశాఖ సెక్రటరీ కే సూర్యనారాయణ, ఒలింపిన్ మాణిక్యాలు నాగేశ్వరరావు అభిమానులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిపెట్టండి

**నిర్దేశ గడువులోగా సరైన పరిష్కారం చూపండి**

**అధికారులతో జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా నిధి మీనా**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 28 సూర్య న్యూస్** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించి నిర్దేశ గడువులోగా సరైన



పరిష్కారం చూపేందుకు అధికారులు కృషిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా.. డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు తదితరులతో కలిసి అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ వ్యవస్థపై ప్రత్యేకంగా దృష్టిసారించడం జరుగుతోందని జిల్లాస్థాయి అధికారులు తమ పరిధిలోని క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేసి అర్జీల పరిష్కారంపై దృష్టిసారించాలన్నారు. ఎప్పటికప్పుడు అర్జీల పరిష్కారానికి సంబంధించిన పురోగతిపై ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 157 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూ-60, పోలీస్-20, ఎంఏయూడీ-23, పంచా యతీరాజ్-10, ఆరోగ్యం-8 విద్య-5, ఎక్సైజ్-3 ఉపాధి-3 డీఆర్‌డీఏ-2 ఇరిగేషన్-2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్-2, ఆర్ అండ్ బీ-2 మైన్స్ అండ్ జియాలజీ-2, వ్యవసాయం-1 ఐసీడీఎస్-1 ఉద్యాన-1, మైనారిటీ సంక్షేమం-1 మార్కెటింగ్-1, ఏపీసీపీడీసీఎల్-1 హౌసింగ్-1, డ్వామా-1 ఎండోమెంట్స్-1, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం-1, కాలుష్యం-1 సహకార-1 ఆహార తనిఖీలు-1, పౌర సరఫరాలు-1 బ్యాంకు సంబంధిత-1 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యాజమాన్యం వైఖరి పట్ల ఎల్ఐసి ఏజెంట్ల నిరసన



**జగ్గయ్యపేట అక్టోబర్28 సూర్యన్యూస్** ఎల్ఐసి యాజమాన్యం అక్టోబర్ 1, 2024 నుండి ప్రవేశపెట్టిన నూతన నిరంకుశ విధానాలకు నిరసనగా ఆల్ ఇండియా యూనియన్ నాయకుల పిలుపుమేరకు శాంతియుతంగా పట్టణంలోని ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం 28వ రోజు బ్రాంచ్ కార్యాలయం వద్ద ఏజెంట్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏజెంట్లు ఎల్ఐసి నూతన నిరంకుశ విధానాలకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీలపై జిఎస్టి రద్దు చేయాలని, పాలసీలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని, పాలసీలపై బోనస్ ను పెంచాలని, ఏజెంట్ల డిమాండ్లను ఎల్ఐసి యాజమాన్యం అంగీకరించేంతవరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎం కొండయ్య, సెక్రటరీ ఏ సైదులు, ట్రెజరర్ టీ నరేంద్ర కుమార్, జోనల్ ఈసీ మెంబర్ పిసి వెంగళరావు, డివిజన్ జాయింట్ సెక్రటరీ జి మురళి కృష్ణ, ఏజెంట్లు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కొరడా

**ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు**

**గద్వాల టౌన్ అక్టోబర్ 28సూర్య న్యూస్** వాహనాలకు నెంబర్ ప్లేటు లేకుండా రోడ్లపై నడిపితే ఎవరిని ఉపేక్షించబోమని గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు అన్నారు.



సోమవారం సాయంత్రం సిఐ కార్యాలయ పరిధిలో వాహన తనిఖీలు నిర్వహించి, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ... వాహనాలకు నెంబర్ ప్లేట్లు, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు చేపట్టిన తనిఖీల్లో నెంబర్‌ప్లేట్లు లేని వాహనాలను గుర్తించి వారికి జరిమానా విధించారు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. వాహనదారులు తమ వాహనాలకు ముందు, వెనక తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలన్నారు. నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలు నడపడం, స్టిక్కర్స్ వేయడం, వంచడం, ట్రిపుల్ రైడింగ్, సౌండ్ పొల్యూషన్ వంటివి చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి వాహనాలను గుర్తించి సీజ్ చేయడం జరిగిందన్నారు. అట్టి వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే జరిమానాలు తప్పవన్నారు. గద్వాల టౌన్ పరిధిలో ప్రతినిత్యం వాహనాల తనిఖీతోపాటు బ్రీత్ అనలైజర్ ద్వారా డ్రంక్,డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ రమేష్, శివకుమార్, సుధాకర్,తిమ్మప్ప, విష్ణు పాల్గొన్నారు.

## 30 రోజుల జైలు శిక్ష

**మహానంది అక్టోబర్ 28 సూర్య న్యూస్:** మహానంది మండలం ఎం సి ఫారం కు చెందిన ఈ శ్యామ్ అనే వ్యక్తి కి 30 రోజుల జైలు శిక్ష విధించినట్లు మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి సోమవారం పేర్కొన్నారు. మద్యం సేవించి అక్కడికి వచ్చి పోయే మహిళలను,



ఎం సి ఫారం లో ఉన్న కాలేజీ లోనికి వెళ్లి విద్యార్థులను కూడా ఇబ్బంది పెట్టడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉండడంతో కేసు నమోదు చేశామన్నారు. కోర్ట్ లో హాజరు పరచగా నిందితునికి రెండవ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ 30 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. నిందితుని నంద్యాల సబ్ జైలుకు తరలించామన్నారు.

### కిమ్స్ బొల్లినేని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పోలీస్ కుటుంబ సభ్యులకు
## రక్తదాన శిబిరం ఉచిత మెగా మెడికల్ క్యాంపు

**22 రకాల స్పెషలిస్ట్ డాక్టర్లతో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపు...రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రాజమండ్రి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్**








**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 28సూర్య న్యూస్:** పోలీస్ అమరవీరుల సంస్కరణ స్మారకోత్సవాలలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ది. 28, తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు రాజమహేంద్రవరం, జాంపేటలో గల పోలీస్ కన్వెన్షన్ హాల్ నందు కిమ్స్ బొల్లినేని హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా పోలీస్ వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ మెగా మెడికల్ క్యాంపులో కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ సీఈవో మరియు చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎన్.ఎస్ రామరాజు, కిమ్స్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్వర్ణ రామ్మోహన్ జాయింట్స్ఆర్థోపెడిక్స్ సర్జన్ డాక్టర్ ఆనంద చౌదరి,క్యాన్సర్, యూరాలజీ, న్యూరాలజీ,న్యూరో సర్జరీ,ప్లాస్టిక్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనిక్, కార్డియాలజీ, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, గ్యాస్ట్రోఎంటరాలజీ మరియు ఆంకాలజీ విభాగములకు సంబంధించిన అత్యంత అనుభవజ్ఞులైన డాక్ట ర్లు అందుబాటులో ఉండి పరీక్షలు నిర్వహించి, వైద్యం అం దించి,అవసరమగు వారికి ఉచితంగా పలు రకాల మందుల ను పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ పోలీసు సిబ్బంది అంతా తమ ఆరోగ్యం పట్ల అప్రమ త్తంగా ఉండాలని, తమ ప్రాణాలను కూడా పణంగా పెట్టి ప్రజలకు సేవ చేసే ఉద్యోగం పోలీసు ఉద్యోగం అని, ఆరో గ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు సమర్థవంతంగా నిర్వహించగలమని, అటువంటి ఉద్యోగం చేస్తున్న జిల్లా పోలీస్ సిబ్బంది యొక్క ఆరోగ్యం కోసం ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించామని, ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్యాంపు మొత్తాన్ని నిర్వహించినటువంటి డాక్టర్ దీపక్ డి.ఎం.ఆర్కుజిల్లా ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా యొక్క శాంతి భద్రతలు మరియు జిల్లా సిబ్బంది యొక్క సంక్షేమమే ముఖ్య ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలియజేస్తూ, ఈ మెగా మెడికల్ క్యాంపును దగ్గరుండి ఆర్గనైజ్ చేసిన అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజుని, డి.ఎస్.పి( ఏ ఆర్) రవి కుమార్ ని, ఇన్స్పెక్టర్( ఎస్ బి) అనసూరి శ్రీనివాసరావు ని, ఇతర అధికారులను మరియు సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఉచిత పోలీస్ మెడికల్ క్యాంపుకు సుమారు 400 మంది పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులను
# నిర్ణీత గడువు లోపల పరిష్కరించండి

**జిల్లా ఎస్పీ.అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల అక్టోబర్ 28సూర్య న్యూస్** జిల్లా లో బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక



కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాది దారుల నుంచి 115 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

### ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన
# నూతన మద్యం పాలసీ పకడ్బందీగా అమలు

**జిల్లా ఎక్సైజ్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని**

**జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి సిహెచ్. లావణ్య**

**లైసెన్సులు జారీ ప్రక్రియ ఈనెల 31 తో ముగియనుంది**

**ఎవరైతే లైసెన్స్ పొందుతారో ఖచ్చితంగా అన్ని నిబంధనలు పాటించాలి**

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 28.సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీ 2024 వ సంవత్సరంను




పకడ్బందీగా అమలు చేయడానికి తూర్పుగోదావరి జిల్లా ఎక్సైజ్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి సిహెచ్. లావణ్య సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 125 మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యాపారులకు లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. వీటికి సంబంధించి లైసెన్సులు జారీ చేసే ప్రక్రియ ఈనెల 31 తో ముగియనుందని, ఎవరైతే లైసెన్స్ పొందుతారో వారు ఖచ్చితంగా అన్ని నిబంధనలు పాటించాలన్నారు. ముఖ్యంగా మధ్యాన్ని ఎమ్మార్పీ రేట్లుకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు అమ్మినట్లయితే చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా బెల్ట్ షాపులు నిర్వహణ కూడా చట్టరీత్యా నేరం ఈ చర్యలకు ఎవరు పాల్పడిన ఎక్సైజ్ చట్టం ప్రకారంగా కేసులు నమోదు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నాటుసారవిక్రయాలు ఎక్కడ జరిగిన తయారీ మరియు రవాణా చేసినా, కల్తీ కల్లు, గంజాయి అమ్మకం, రవాణా, అక్రమ నిల్వలు, ఇతర మత్తు పదార్ధాల అమ్మకాలు, వినియోగము, నిల్వలు కలిగి ఉన్నా వారి పైన కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఆఫీసు టోల్ ఫ్రీ నెంబర్ కు 7093273981 ఫిర్యాదు చేయవచ్చునని, సమాచారము తెలిపిన వారి వివరాలు గోప్యముగా ఉంచడం జరుగుతుందని జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారిసిహెచ్. లావణ్య ఆ ప్రకటనలో తెలియజేశారు.

### ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను
# వెంటనే పరిష్కరించాలి

**ఉద్యోగుల సంగం జిల్లా అధ్యక్షులు పి గిరి ప్రసాద్ వర్మ**

**గోపాలపురం అక్టోబర్ 28 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల తక్షణమే పరిష్కరించాలని ఏ పి ప్రభుత్వ ఉద్యోగులసంగం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కోరారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉద్యోగులతో సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గిరి ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లో రూపు దిద్దుకొన్న సచివాలయ ప్రజలకు ఆశేషమైన అందిస్తున్నదని అన్నారు.ఈ వ్యవస్థ లో పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది ఎందరో విద్యాధికులు ఉన్నారని ఆయన అన్నారు.సచివాలయ ఉద్యోగుల తీవ్రమైన మానసిక వేదన తో ఆందోళన కు గురౌతున్నారని, దీనికి తమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ అందరికంటే ముందుగా స్పందించివారి డిమాండ్ల సాధనకు ఏ పి జి ఈ ఏ పక్షాన కృషి చేస్తున్నారన్నారు.మన పక్క జిల్లా పశ్చిమగోదావరి జిల్లాలో అక్రమంగా సస్పెండ్ కాబడ్డ సచివాలయ ఉద్యోగి పక్షాన ఆ జిల్లా ఎపిజిఈఏ మాత్రమే పోరాడుతుందని, త్వరలోనే ఆ ఉద్యోగికి తిరిగి ఉద్యోగం ఇప్పించే వరకూఏపిజిఈఏ మాత్రమె పోరాడుతుందని వర్మ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కేంద్రమైన డిసెంబర్ 8న తమ రాష్ట్ర నేత కేఆర్ సూర్యనారాయణ గారు నేతృత్వంలో వేలాది మందితో అన్ని రంగాల ఉద్యోగులతో జిల్లా సభ జరుపనున్నామని ఈ సభ ద్వారా ఉద్యోగుల ఆందోళన ఆవేదన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లను ఉన్నామని జిల్లా అధ్యక్షుడు పి గిరి ప్రసాద్ వర్మ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తుందని ఏపీ జిఈఏ సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేస్తుందని ఆయన అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు డిఎస్ శామ్యూల్ ఛాంబర్లిన్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో విందు స్థాయిలోనే గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలు తక్షణం ప్రభుత్వం పరిష్కరించాలని డిపార్ట్మెంట్ పరీక్షల పేరుతో వేధించడాన్ని తమ ఏపీజీఏ తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నదని తక్షణం వారికి న్యాయం చేయాలని కోరారు. సంఘ జిల్లా కోశాధికారి కాకర్ల వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో అత్యంత కీలకమైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ హార్టికల్చర్ శాఖలో గతంలో అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు 1000 హెక్టార్స్ కు బదులు ప్రస్తుతం 100 హెక్టార్ల నుండి 2000 హెక్టార్ల వరకు ఒక్కరే ఉండటం ఆశాస్త్రి ఏమని అన్యాయమని అన్నారు. దీనిపై ప్రభుత్వం రేషన్ చేయాలని ఏపీజీఏ డిమాండ్ చేస్తుందన్నారు. రాజమండ్రి రూరల్ కమిటీ అధ్యక్షులు ఎన్వి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగంలోని ఇరిగేషన్ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ పబ్లిక్ హెల్త్ ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల సుపెరిమెంట్స్‌కు టెక్నికల్ ఆఫీసర్లకు తక్షణం గెజిటెడ్ హోదా కల్పించాలని కోరారు .ప్రభుత్వా నికి ఆర్థిక భారం లేని ఇలాంటి డిమాండ్లు పరిష్కరించడం ప్రభుత్వానికి అభ్యంతరం ఉండదని అన్నారు. గోపాలపురం మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందన్నారు. ఏపీజిఈఏ పక్షాన జిఎస్ రమేష్ ఎండోమెంట్ ఉద్యోగుల సమస్యలు ప్రస్తావించారు .ఈ సభలో డిసెంబర్ 8న రాజమండ్రిలో జరుగు ఏపీ జిఈఏ సభ కు పెద్ద ఎత్తున తరలిరావాలని సమావేశం తీర్మానించింది సభలో గోపాలపురం ఏపీజిఈఏ తాలూకా యూనిట్ నూతన కమిటీ సభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది బి ఎస్ ఎస్ అధ్యక్షులుగా బి రాజారావు అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ ఉపాధ్యక్షుడుగా కేవిఎన్ వై ప్రసాద్ కార్యదర్శిగా శాంతి సుప్రియ కోశాధికారిగా కేవన్ రాజు ఉపాధ్యక్షులు జి మణికంఠ ఏ నవీన్ రాజు తదితరులు తదితరులను ఎన్నుకున్నారు. సమావేశంలో కె వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ షర్మిలమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పి.మురళీకృష్ణ**

**కర్నూలు అక్టోబర్ 28సూర్య న్యూస్** దివంగత ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసురాలు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి మురళీకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం విజయవాడలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి అధ్యక్షతన ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల కోఆర్డినేటర్ పలక్ వర్మ సమక్షంలో జరిగిన సమావేశంలో కర్నూలు జిల్లా నాయకులతో కలిసి హాజరైన మురళీకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే షర్మిలమ్మ దేయమని షర్మిలమ్మ ఒక ప్రణాళిక ప్రకారం జిల్లాల వారీగా సమావేశాలు జరపడం పార్టీ బలోపేతానికి పునాది అని. జిల్లా కాంగ్రెస్ కమిటీ నియోజకవర్గ ఇన్చార్జిల సమన్వయంతో పనిచేస్తే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో




కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధిస్తుందని పార్టీ కోసం పనిచేసే వారికి పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు కర్నూలు పార్లమెంటులో బీసీలు, ఎస్సీలు, మైనార్టీలు ఎక్కువగా ఉన్నారని త్వరగా నియోజకవర్గ కోఆర్డినేటర్లను నియమిస్తే వారి సమన్వయంతో ప్రతి జిల్లాలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మరియు గ్రామ, వార్డు, బూత్ కమిటీలు వేసి పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మురళీకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి అంబటి రామకృష్ణ యాదవ్ మరియు కర్నూలు జిల్లా నందలి అసెంబ్లీ నియోజక వర్గాల కోఆర్డినేటర్లు షేక్ జిలాని భాష, ఎం ఖాసిం వలి, జీ రమేష్ యాదవ్, మురళీ కృష్ణంరాజు, బి క్రాంతి నాయుడు, యు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్, డివి సాంబశివుడు ఎన్ సి బజారన్న, షేక్ ఖాజా హుస్సేన్, అనంతరత్నం, ఈ లాజరస్, వెంకట సుజాత, సాయి కృష్ణ తిప్పన్న నాయుడు, ఎన్ సుంకన్న ప్రతాపరెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**వెల్లువలా వచ్చి..సమస్యలు చెప్పిన మండల ప్రజలు**

**పార్టీలకతీతంగా ప్రజల కోసం పని చేయాలని మంత్రి సవితమ్మ అధికారులకు సూచన**

**గోరంట్ల అక్టోబర్ 28 సూర్య న్యూస్** ప్రజల అర్జీలను జవాబుదారి విధానంతో స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తామని గోరంట్ల మండలం వెలుగు కార్యాలయంలో ప్రజా సమస్యల





పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆర్ డి ఓ సువర్ణ తో కలసి నిర్వహించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ నిర్వహించారు, మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు,పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు,అయితే 235 మంది తమ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి నేరుగా సమస్యలు వినిపించి వినతి పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా 167 మంది రెవెన్యూ సమస్యలతో అర్జీలు సమర్పించారని తాసిల్దార్ మారుతి తెలిపారు, అలాగే 68 అర్జీలు అన్ని రకాలుగా సమస్యలు ఉన్నాయన్నారు, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికి అక్కడే సమస్యలు ను కొన్నింటిని పరిష్కరించారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు పథకాలు అందాలన్నారు. ఎక్కువగా భూమి అక్రమాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్డు సమస్యలు పెద్ద ఎత్తున వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ వైసీపీ నాయకుల భూదాహం వలన ఈరోజు ఎంతో మంది సామాన్యులు ఇబ్బంది పడుతున్నారన్నారు.గత ప్రభుత్వం లో ఇలాంటి అక్రమాలకు కొందరు అధికారులు కూడా సహకరించారన్నారు. వీటిన్నింటినీ పరిష్కారిస్తామని ఇందుకు కొంత సమయం పడుతుందన్నారు. అలాగే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పక్కా ఇళ్లుపింఛన్లు ,అందిస్తామన్నారు.అర్జీలను శాఖల వారీగా విభజించి సమస్యల పరిష్కారానికి కృషిచేయడం జరుగుతోందన్నారు, ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి, వాటి స్టేటస్ ను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు ఆదేశించిన మంత్రి సవితమ్మ, ఆర్డీవో సువర్ణ,డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నరేంద్ర కుమార్,తాసిల్దార్ మారుతి, సీఐ బోయ శేఖర్,ఏపీఎం నాగమణి,ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత,విద్యుత్ శాఖ అధికారి బాలకృష్ణ నాయక్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి,బిజెపి నియోజక వర్గం నాయకులు బొట్టు శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,లక్ష్మీ నారాయణ,చంద్ర,మల్లా పల్లి మొహమ్మద్, హసేన్ ఖాన్,రాజా రెడ్డి,గట్టు చంద్రశేఖర్ రెడ్డి,తిరుపాల్ తో పాటు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పోలీసుల అమరవీరుల సంస్మరణ
## దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

**నెల్లూరు/ కోవూరు అక్టోబర్ 28 సూర్య న్యూస్** కోవూరు నియోజకవర్గం కోవూరు మండల పరిధిలోపోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కోవూరు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో తాలూకా ప్రాంగణం వద్ద మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు , ఈ రక్తదాన శిబిరంలో విద్యార్థులు పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్





మరియు రూరల్ డిఎస్పి ల ఆదేశాల మేరకు కోవూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు రక్తదానం ప్రాణదానంతో సమానం అని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య వైద్య విధానం రక్త నిధి ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించామన్నారు ప్రభుత్వ రక్త నిధిలో రక్తం కొరతగా ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆ కొరతని తీర్చాలని కోరారు ఈ శిబిరంలో సుమారు 100 మంది వరకు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

### మెరుగైన వైద్యం అందించడమే
# చంద్రబాబు లక్ష్యం

**48 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను అందజేసిన కొండబాబు**

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 28 సూర్య న్యూస్** ఆంధ్ర రాష్ట్రాన్ని ఆరోగ్య రాష్ట్రంగా తీర్చిదిద్ది రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ




శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 48 లక్షల రూపాయల చెక్ లను 18 కుటుంబాలకు శాసనసభ్యులు వనమాడి కొండబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ఆరోగ్య రాష్ట్రంగా తీర్చిదిద్ది పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని గత వైసిపి ప్రభుత్వం వైద్యాన్ని పూర్తిగా విస్మరించి పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడే విధంగా పాలన సాగించిందని అధికారం చేపట్టిన వెంటనే కూటమి ప్రభుత్వం విద్యా వైద్య పై ప్రత్యేక దృష్టి సారించి పాలన చేస్తుందని బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సునీత, మేడిశెట్టి ఈశ్వరరావు (చిన్ని) పసగడుగులు శేషగిరిరావు,పొంగా బుజ్జి,నీలకాయల సన్నీ,రిక్కా లక్ష్మి, అమలకంటి బలరాం,రెడ్నం సత్తిబాబు, తెప్పల రామలింగేశ్వరరావు,సతీష్, తాడిచర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పై అవగాహన








**మంత్రాలయం అక్టోబర్ 28 సూర్య న్యూస్** సమాచార హక్కు చట్టం 2005 గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ సూచించారు. సోమవారం మంత్రాలయం లోని మండల వ్యవసాయ అధికార కార్యాలయం లో సమాచార హక్కు చట్టం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అడిగితే 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలని వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా %=ు×%-2005 యొక్క ఆవశ్యకత మరియు సమాచార శేఖర్ గురించి వివరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల హామీలకు కట్టుబడి ఉంది

**10 లక్షల కోట్లుతో వైయస్ఆర్‌సీపీ ఏపీకి అప్పుల భారం పెట్టింది...దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలెండర్ అందిస్తున్నాం**

**సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తాం...మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 28 సూర్య న్యూస్:** ఎన్డీయే కూటమి గత ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఇచ్చిన ప్రతి వాగ్ధానాన్ని నెరవేరుస్తామన్నారు. మెయిన్ రోడ్డులోని హోటల్ జగదీశ్వరిలో కూటమి నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్లు అప్పుల భారం మిగిల్చిందన్నారు. గత పాలనలో అప్పుల భారం తప్పితే రాష్ట్రాభివృద్ధి శూన్యమన్నారు. సూర్యుడు పొద్దు పొడవ ముందే పించన్లు అందచేస్తున్న ఘనత తమ కూటమి ప్రభుత్వానిదన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో ఒకట్కైన పెన్షన్‌ను ఒక్కసారిగా 1000 రూపాయిలు పెంచి ఇస్తున్నామన్నారు. గత జగన్ ప్రభుత్వం మాదిరి 1000 ఇస్తామని ఏడాదికి రూ. 250 చొప్పున తాము ఇవ్వలేదని గుర్తు చేశారు. గత పాలనలో ఒక కొత్త పెన్షన్ ఇచ్చిన దాఖలాలు లేవని, రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. కొత్త పింఛన్లు కోసం వెలాదిగా దరఖాస్తులు వస్తున్నాయన్నారు. దీపావళి సందర్భంగా ఉచిత గ్యాస్ సిలెండర్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. తెల్ల కార్డు, ఆధార్ కార్డు ఉన్నవారు



పథకానికి అర్హులన్నారు. ఈ నెల 29వ తేదీన నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందన్నారు. దీపావళి సందర్భంగా అక్టోబర్ 31 నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభం కానుందన్నారు. ఇంటికి గ్యాస్ సిలెండర్ వచ్చిన తరువాత యదావిధిగా డబ్బులు చెల్లించిన రెండు రోజుల్లో అర్హుల ఖాతాల్లోకి సబ్సిడీ సొమ్ము జమ అవుతుందన్నారు. ఇక ఈ పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించనున్నామని తెలిపారు. అక్టోబర్ 31 నుంచి మార్చి నెలాఖరులోగా ఒక సిలిండర్.. అలాగే 2025 ఏప్రిల్ 1 నుంచి జుల్కై వరకూ రెండో సిలిండర్.. జుల్కై నుంచి నవంబర్ వరకూ మూడో సిలిండర్ ఉచితంగా అందిస్తామన్నారు. ఉచిత గ్యాస్ సిలెండర్ పథకంలో ఏమైనా సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చెయ్యాలని సూచించారు. ఆఫ్ ల్కైన్‌లో కూడా ఇసుక తీసుకెళ్ళేలా చర్యలు తీసుకున్నామన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచమని చెప్పిన మాటకు తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సోలార్ పవర్ అభివృద్ధి చేసుకోవడంతో కరెంట్ చార్జీలు అదుపులోకి వస్తాయన్నారు. 4 నెలలు అయినా కడప ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీ ముఖం చూశాడా..? అని విమర్శించారు. వాళ్ళా మమ్మిల్ని విమర్శించేందంటూ ధ్వజమెత్తారు. జగన్ చేసిన అన్యాయానికి అతని తల్లి, చెల్లి వాపోతున్నారని అన్నారు.ఈ సమావేశంలో కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, బుడ్డిగ రాధా, ఉప్పులూరి జానకి రామయ్య, తవ్వా రాజా, కిలపర్తి శ్రీనివాస్, మజ్జి రాంబాబు, కంటిపూడి శ్రీనివాస్, ద్వారా పార్వతి సుందరి, శెట్టి జగదీష్, మరుకుర్తి రవి యాదవ్, హరి బెనర్జీ, అడబాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.